

మరిన్ని కథనాల
కోసం
యూట్యూబ్‌లో
ప్రసారమవుతున్న
మీ
SREECHAKRA
NewsTVని
వీక్షించవచ్చు.
ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY








సంపుటి 10 | సంచిక 231 | కర్నూలు | శనివారం సెప్టెంబర్ 20 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


# సమర్థ నీటి నిర్వహణతో కరువును పారద్రోలుతాం

**భూగర్భ జలాలు పెంచుకోవాల్సి ఉంది**
**డిసెంబరు 25 నాటికి పోలవలం డయాఫ్రమ్ వాల్ పూర్తి**
**ఉమ్మడి ఏపిలో అధికా ప్రాజెక్టులు తానే ప్రారంభించా**
**నల్లగొండ ఫ్లోరైడ్ నిర్మూలనకు శ్రీశైలం నీటిని తరలించా**
**నదుల అనుసంధానానికి తాము సిద్దంగా ఉన్నాం**
**నీటి పారుదల ప్రాజెక్టులపై సిఎం చంద్రబాబు ప్రకటన**

అమరావతి,సెప్టెంబరు19 (శ్రీచక్ర) నీటిని సమర్థంగా నిర్వహిస్తే కరవు అనే మాట రాదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఎక్కడికక్కడ భూగర్భ జలాలను పెంచుకోవాల్సిన అవసరం ఉందని, ఈ మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సరైన వినియోగంతో రాష్ట్రంలో 700 టీఎంసీల మేర భూగర్భ జలాలు పెరుగుతాయని చెప్పారు. పదేళ్లలో 439 టీఎంసీలు కృష్ణా డెల్టాకు తీసుకొచ్చినట్లు- తెలిపారు. డిసెంబరు 25 నాటికి పోలవలం దయాఫ్రమ్ వాల్ పూర్తి చేస్తామని వెల్లడించారు. ఆంధప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు రెండో రోజు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు ప్రాజెక్టులపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీ, తెలంగాణలో మెజారిటీ- ప్రాజెక్టులు తాను ప్రారంభించినవే అని వెల్లడించారు. తొలిసారి అనంతపురంలో రైతులకు పెట్టుబడి రాయితీ ఇవ్వడం ప్రారంభించామని అన్నారు. ఉపాధి లేక పాలమూరు జిల్లా నుంచి వలసలు వెళ్లేవారు అని గుర్తు చేశారు. ఫ్లోరైడ్ బాధిత నల్గొండ జిల్లాకు శ్రీశైలం జలాలు అందించామని తెలిపారు. నల్గొండకు లిఫ్ట్ ద్వారా ఎడమ కాలువ నీళ్లిచ్చామన్నారు. నదుల అనుసంధానంతో సాగుకు ఊతమని వాజ్‌పేయీకి సూచించానని తెలిపారు. అప్పుడు టాస్క్‌ఫోర్స్ వేసినా అనంతర పరిణామాలతో ముందుకు సాగలేదన్నారు. నదుల అనుసంధానం చేయాలని ప్రధాని మోదీకి సూచించానని తెలిపారు. నదుల అనుసంధానానికి కొన్ని రాష్ట్రాలు సిద్ధంగా లేవని మోదీ చెప్పారన్నారు. చొరవ చూపిన రాష్ట్రాలు ముందుకెళ్లాలని మోదీ సూచించారని తెలిపారు. సరైన సమయంలో గంగా, కావేరి అనుసంధానం చేపడతామన్నారు. నదుల అనుసంధానం బాధ్యత ఎన్డీయే ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. 2020 కి పూర్తి కావాల్సిన ప్రాజెక్ట్ ను గత ప్రభుత్వం చెడ గొట్టిందన్నారు. ఇది నా పూర్వ జన్మసుకృతం.. మొత్తం 40 నదులు, 19 లక్షల వ్యవసాయ పంపుసెట్లు- ఉన్నాయి. నదులు అనుసంధానించి నీటిపారుదల ప్రాజెక్టులు పూర్తి చేయాలన్నారు. 2014-19 కాలంలో నీటిపారుదలకు రూ.68,417 కోట్లు- ఖర్చు చేశామన్నారు. వైసీపీ పాలనలో రూ.28,376 కోట్లు- మాత్రమే ఖర్చు చేశారు. ఈ ఏడాది నీటిపారుదలకు రూ.12,454 కోట్లు- ఖర్చు చేశాం. ఐదేళ్లలో నీటిపారుదలకు రూ.70 వేల కోట్లకుపైగా ఖర్చు చేస్తామన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాజెక్టుల పూర్తికి చర్యలు చేపడతామన్నారు. మేజర్, మీడియం రిజర్వాయర్లలో 94 శాతం నీళ్లు వచ్చాయన్నారు. ఏ పని చేసినా కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చి చేస్తుంది. మాకు నీళ్లు కావాలి అని ప్రకాశం జిల్లా వాళ్ళు చాలా సందర్భాల్లో అడిగారు. వెలిగొండ కు నీళ్లు ఇచ్చామని వైసిపి అబద్ధాలు చెప్పింది. 2059 కోట్ల ఖర్చు తో వచ్చే జులైకు ప్రకాశంలో కనిగిరి.. మార్కాపురం.. ఎర్రగొండపాలెం..కు నీళ్లు ఇచ్చే ఏర్పాటు- చేస్తామని సీఎం తెలిపారు. గత 5 సంవత్సరాల ప్రభుత్వ కాలం లో ప్రాజెక్ట్ లకు గ్రీజ్ కూడా పెట్టలేదు.. శ్రీశైలం ప్రాజెక్టు కు 204 కోట్ల తో టెండర్ల కు ఆహ్వానం.. వైసిపి పార్టీ కి సాగునీటి పై సరి అయిన విధానం లేదని సె-టైర్లు వేసిన ముఖ్యమంత్రి... అసెంబ్లీ హాలులో గత వైసీపీ ప్రభుత్వంలో సాగునీటి ప్రాజెక్టు ల పై మాజీ ముఖ్యమంత్రి తోపాటు-, మంత్రులు మాట్లాడిన వీడియోలను అసెంబ్లీలో ప్రదర్శించిన ముఖ్యమంత్రి... కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదు... సంకల్పబలం గట్టిగా ఉంది కాబట్టి పులివెందులకు సైతం నీటిని ఇచ్చాం అని చెప్పారు. అధికారంలో ఉన్నప్పుడు బాధ్యతగా ప్రవర్తించడం ప్రతి ఒక్కరి బాధ్యత... రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ కోసం 903 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే, కపే÷ ఆ ప్రాజెక్ట్ ను నిలిపి వేసింది... ఏ పని చేసినా ఈ ప్రభుత్వం ప్రాధాన్య కార్యక్రమంగా చేస్తాము... కరువు జిల్లా గా ఉన్న ప్రకాశం జిల్లా కు వెలిగొండ ప్రాజెక్టు ద్వారా నీరు అందించేందుకు 1996 వ సంవత్సరం లో పునాది వేశాను.. 4306 కోట్ల ఖర్చు చేసాము,మరొక 2059 కోట్లు- ఖర్చు చేసి ఉంటే ప్రాజెక్ట్ పూర్తి అయ్యేది... కానీ ప్రాజెక్ట్ పూర్తి కాకుండానే గత ప్రభుత్వం హడావుడి గా ప్రారంభించింది.. ప్రకాశం పశ్చిమ ప్రాంతం సస్యశ్యామలం చేసేందుకు వచ్చే ఏడాది జులై వరకు పూర్తి చేస్తామన్నారు. కుప్పం ప్రాంతానికి నీళ్లు తరలించి జలహారతి ఇవ్వడంతో తన జన్మ సార్థకమైందన్నారు. పోలవరం నిర్మాణంలో సమస్యలు అధిగమిస్తూ వచ్చాం. గత పాలనలో ప్రాజెక్టు డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోయింది. దీనికి మళ్లీ రూ.వెయ్యి కోట్లు- ఖర్చు చేసే పరిస్థితి



ఏర్పడింది. డిసెంబరు 25 నాటికి పోలవలం దయాఫ్రమ్ వాల్ పూర్తి చేస్తాం. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ద్వారా వంశధార వరకు నీళ్ల తరలించవచ్చు. రూ.960 కోట్లతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పనులు 75 శాతం పూర్తయ్యాయి. అక్టోబరులోనే అనకాపల్లి వరకు ఈ జలాలు తీసుకొస్తాం. రూ.1425 కోట్లతో ఈ ప్రాజెక్టును పోలవరం కుడి కాలువతో అనుసంధానించాం. శ్రీశైలంలో నిల్వ చేసిన నీళ్లు సీమ, హంద్రీనీవా, గాలేరు-నగరికి; మల్యాల నుంచి కుప్పం ప్రాంతానికి హంద్రీనీవా జలాలు తరలించాం. పులివెందులలోని చెరువులకూ నీళ్లందించాం.

## స్కూళ్ల సెలవుల్లో మార్పులు

**22 నుంచి అక్టోబర్ 2 వరకు సెలవులు**



అమరావతి, ఆగస్టు19(శ్రీచక్ర) : స్కూళ్లకు దసరా సెలవుల తేదీల్లో మార్పు చోటు చేసుకుంది. సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు సెలవులు ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ మేరకు ఒక ట్వీట్ చేశారు. పాఠశాలలకు దసరా సెలవులు ఈ నెల 22వ తేదీ నుంచి ఇవ్వాలని ఉపాధ్యాయులు కోరుతున్నారని తన దృష్టికి వచ్చిందని మంత్రి పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో.. వారి కోరిక మేరకు విద్యా శాఖ అధికారులతో చర్చించి సెలవులపై నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. దీని ప్రకారం.. దసరా పండుగకు సెప్టెంబర్ 22వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు సెలవులు ఇవ్వాలని నిర్ణయించామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ప్రభుత్వం తాజా నిర్ణయంతో దసరా పండుగకు 12 రోజులు రానున్నాయి. కాగా, అంతకు ముందు స్కూళ్లకు దసరా పండుగ సెలవులను సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు మొత్తం 9 రోజులు ప్రకటించారు. అయితే, దీనిపై పునరాలోచించాలని ఉపాధ్యాయులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి.. మరో 3 రోజులు పెంచుతూ 9 రోజుల సెలవులను కాస్తా 12 రోజులుగా ప్రకటించింది.

## భారత్ అమెరికా వాణిజ్య చర్చలు సానుకూలం.. ఎంఈఏ వెల్లడి

న్యూఢిల్లీ(శ్రీచక్ర) : భారత్, అమెరికా దేశాల మధ్య జరిగిన వాణిజ్య చర్చలు సానుకూల దిశగా సాగాయని, పరస్పరం లబ్ధి చేకూరేలా తదుపరి ద్వైపాక్షిక చర్చల ప్రయత్నాలు ముమ్మరం చేసేందుకు ఇరుదేశాలు ఆంగీకరించాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ శుక్రవారంనాడు తెలిపింది.ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై భారత్-అమెరికా తొలి రౌండ్ చర్చలు ఇటీవల ముగియడంతో ఎంఈఏ తాజా ప్రకటన చేసింది. భారత్ వస్తువులపై అమెరికా 50 శాతం సుంకం విధించిన అనంతరం ఇరుదేశాల మధ్య చర్చలు జరగడం ఇదే మొదటిసారి.'అమెరికా ప్రతినిధి బ్రెండెన్ లించ్ నేతృత్వంలోని బృందం వాణిజ్య శాఖ ప్రతినిధి బృందంతో ఈనెల 16న



సమావేశమైంది. అమెరికాతో ట్రేడ్ డీల్‌పై జరుగుతున్న చర్చలను ముందుకు తీసుకువెళ్లేందుకు ఈ సమావేశం జరిగింది. సానుకూల దిశగా చర్చలు జరిగాయి. తదుపరి చర్చల కోసం ఎదురుచూస్తున్నాం. పరస్పర ప్రయోజనం చేకూరే వాణిజ్య ఒప్పందంపై సాధ్యమైనంత త్వరగా ఒక నిర్ణయానికి వచ్చేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేయాలని సమావేశంలో నిర్ణయించారు' అని ఎంఈఓ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ తెలిపారు.

## 474 రాజకీయ పార్టీలపై ఈసీ వేటు




న్యూఢిల్లీ:(శ్రీచక్ర) దేశవ్యాప్తంగా గుర్తింపులేని రిజిస్టర్డ్ పార్టీలపై కేంద్ర ఎన్నికల సంఘం మరోసారి చర్యలు తీసుకుంది. నిబంధనలను ఉల్లంఘించిన 474 పార్టీలను జాబితా నుంచి తొలగించింది. గత ఆరేళ్లుగా ఈ పార్టీలు ఎన్నికల్లో పాల్గొనడం లేనందున ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రకటించింది. మొదటి విడతగా ఆగస్టు 9న 334 రిజిస్టర్ అయిన గుర్తింపు లేని రాజకీయ పార్టీలను జాబితా నుంచి ఈసీ తొలగించింది.'సెప్టెంబర్ 18న రెండో విడతలో భాగంగా 474 ఆర్‌యూపీపీలను జాబితా నుంచి తొలగించాం. గత ఆరేళ్లుగా ఈ పార్టీలు ఎన్నికలకు దూరంగా ఉంటున్నాయి. ఈ కారణంగా గత 2 నెలల్లో 808 ఆర్‌యూపీపీలను జాబితా నుంచి తొలగించాం' అని ఎలక్షన్ కమిషన్ తెలిపింది. ఇటీవల వరకూ 2,520 ఆర్‌యూపీపీలు ఉండగా, డీలిస్టింగ్ ప్రక్రియ తర్వాత అవి 2,046కు చేరుకున్నాయి. ప్రస్తుతం 6 గుర్తింపు పొందిన జాతీయ పార్టీలు,67 రాష్ట్ర పార్టీలు ఉన్నాయని ఎన్నికల సంఘం తెలిపింది.

# గత పాలనలో నిర్లక్ష్యమే.. ప్రాజెక్టులు ధ్వంసం: మంత్రి నిమ్మల

అమరావతి, సెప్టెంబర్ 19(శ్రీచక్ర) : జలవనరుల శాఖపై శాసనసభలో స్వల్పకాలిక చర్చ జరిగింది. జలవనులర శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ... కూటమి అధికారంలోకి వచ్చాక 10 లక్షల కోట్ల రూపాయాలు అప్పులు వారసత్వంగా వచ్చాయన్నారు. ఒక్క సంవత్సరం వర్షాలు బాగాపడితే రెండు మూడేళ్లు కరవు బారిన పడకుండా ప్రజలను కాపాడుకోవచ్చు అని సీఎం అంటారని తెలిపారు. పోలవరాన్ని గత ప్రభుత్వం ప్రశ్నార్థకం చేసిందని విమర్శించారు. టీడీపీ 72 శాతం పూర్తి చేయగా వీరు అయిదేళ్లలో 2 శాతం పూర్తి చేశారన్నారు. 2027 డిసెంబర్ నాటికి ఆ ప్రాజెక్టు పూర్తి చేయాలని సీఎం ఆదేశాలు ఇచ్చారని తెలిపారు.హంద్రీనీవ ద్వారా కృష్ణమ్మ జలాలను 700కు పైగా కిలో మీటర్లు తీసుకువెళ్లామన్నారు. 2026 జూలైకి వెలుగొండ పూర్తి చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్టుల నిర్మాణం చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. రెండు సంవత్సరాల్లో ఉత్తరాంధ్రలోని ప్రాజెక్టులు క్లియర్ చేయాలని నిర్ణయించామన్నారు. ప్రాజెక్టులు, రిజర్వాయర్లు మెయింటెనెన్స్ లేకపోతే ఇబ్బంది ఉంటుందన్నారు.గత ప్రభుత్వం గ్రీజు కూడా పెట్టలేదని... దీని వల్ల ప్రాజెక్టులు, గేట్లు కొట్టుకుపోయాయని అన్నారు. మెయింటెనెన్స్ నిమిత్తం 3 విడుతల్లో రూ.800 కోట్లు సిఎం ఇచ్చారని సభలో తెలిపారు. ఐడీసీ లిఫ్ట్ ఇరిగేషన్లలో 1040 ఉంటే వాటిలో 140 మాత్రామే ఇప్పుడు పనిచేస్తున్నాయన్నారు. దీనికి కారణం కూడా గత ప్రభుత్వ



నిర్లక్ష్యమే... వాటిని సరిచేస్తున్నామని చెప్పారు. ఏపీని కరవు రహిత రాష్ట్రంగా మార్చాలని ఇరిగేషన్ శాఖను ప్రక్షాళన చేసి ముందుకు తీసుకువెళుతున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు

## అక్రమ మైనింగ్‌పై సుప్రీం కీలకతీర్పు

**మూడు నెలల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం**

అమరావతి, ఆగస్టు19(శ్రీచక్ర) : ఓబుళాపురంలో గాలి బ్రదర్స్ అక్రమమైనింగ్‌పై సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. మైనింగ్ సరిహద్దుల ఖరారుపై జస్టిస్ సుధాంశు ధులియా నేతృత్వంలో ప్రత్యేక కమిటీని ధర్మాసనం ఏర్పాటు చేసింది. అక్రమమైనింగ్‌పై మూడు నెలల్లో నివేదిక ఇవ్వాలని ప్రత్యేక కమిటీకి సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను జనవరికి వాయిదా వేసింది సుప్రీం. గాలి బ్రదర్స్‌కు అనుకూలంగా జగన్ హయాంలో ఇచ్చిన అఫిడవిట్‌ను ఏపీ ప్రభుత్వం ఉపసంహరించుకుంది. గాలి బ్రదర్స్ మైనింగ్ చేసుకోవడానికి అనుమతించవచ్చంటూ 2022లో జగన్ ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. సరిహద్దు వివాదం ముగిసిందని, మైనింగ్ కొనసాగించడానికి గాలి బ్రదర్స్‌కు అనుమతి ఇవ్వాలని జగన్ సర్కార్ అఫిడవిట్‌లో పేర్కొంది. దాన్ని వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో అమెకస్ క్యూరీ అఫిడవిట్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో అమెకస్ క్యూరీ నివేదికను పరిగణలోకి తీసుకొని జగన్ ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌ను ఉపసంహరించుకుంటున్నట్లు కోర్టుకు సీనియర్ కౌన్సిల్ సిద్ధార్థ లూత్రా, గుంటూరు ప్రమోద్ కుమార్ తెలిపారు. ఏపీ, కర్నాటక సరిహద్దుల మధ్య వివాదాన్ని తనకు అనుకూలంగా మలుచుకొని అక్రమంగా వేలాది టన్నులు ఇనుప ఖనిజాన్ని తవ్వి ఎగుమతి చేశారు గాలి బ్రదర్స్. ఈ క్రమంలో గాలి బ్రదర్స్‌కు వ్యతిరేకంగా గతంలో ఏపీ ప్రభుత్వం పిటీషన్ దాఖలు చేసింది. ఈ పిటీషన్‌పై గత 15 ఏళ్లుగా సుప్రీంలో విచారణ కొనసాగుతోంది.



# సంపాదకీయం

## స్మార్ట్ ఫోన్లపై నియంత్రణ ఏదీ

భారతదేశంలో స్మార్ట్‌ఫోన్‌లు పిల్లల మానసిక, శారీరక భద్రతకు పెనుముప్పుగా మారుతున్నాయి. స్మార్ట్‌ఫోన్ల ద్వారా పోర్నోగ్రఫీ, హింసాత్మక కంటెంట్‌కు వ్యసనపరులవుతున్నారు. ఈ నేరాలు శ్రుతి మించకముందే ప్రభుత్వం వీటి నేపథ్యాన్ని అధ్యయనం చేసి చిన్న పిల్లలకు స్మార్ట్‌ఫోన్‌లు అందుబాటులో ఉండకుండా చర్యలు తీసుకోవాలి. సామాజిక అభ్యసన సిద్ధాంతం ప్రకారం ఇతరులను వ్యక్తులు, ముఖ్యంగా పిల్లలు గమనించడం ద్వారా, అనుకరించడం ద్వారా ప్రవర్తనలను నేర్చుకుంటారు.స్మార్ట్‌ఫోన్‌లలోని హింసాత్మక, అశ్లీల కంటెంట్ నిరంతర వీక్షణం వారిలో ఆ ప్రవర్తనలను సాధారణీకరించడానికి, సున్నితత్వాన్ని కోల్పోవడానికి దారి తీస్తుంది. ఇప్పటికే బ్రిటన్‌లో 16 ఏళ్ల లోపు పిల్లలకు స్మార్ట్‌ఫోన్ల విక్రయాన్ని నిషేదించే ప్రతిపాదనపై చర్చ జరుగుతుంది. భారత్‌లో ఈ పరిస్థితి మరింత తీవ్రంగా ఉంది. ఇక్కడ 11 ఏళ్లకే పిల్లలు స్మార్ట్‌ఫోన్‌లు వాడుతూ కాలం గడుపుతున్నారు. పెరుగుతున్న సెల్?ఫోన్? వినియోగం పిల్లల మీద తీవ్రంగా ప్రభావం చూపుతోంది. కొన్నేళ్ల క్రితం చందమామను చూపి భోజనం తినిపించే తల్లులు ప్రస్తుతం స్మార్ట్?ఫోన్?లను చూపిస్తున్నారు. ఇక చదువు పేరుతో స్మార్ట్?ఫోన్? వినియోగానికి అలవాటైన పిల్లలు, యువతీ యువకులు వాటికి పూర్తిగా బానిసలవుతున్నారు. చుట్టూ ఉండే సమాజానికి మరింత దూరమవుతున్నారు. ఫ్యామిలీ మెంబర్లు, బంధువులు, స్నేహితులను కలిసి మాట్లాడే పరిస్థితి అనేదే కనిపించడం లేదు. నిత్యం సెల్‌ఫోన్‌లో రీల్స్, షార్ట్స్ చూస్తూ విలువైన సమయాన్ని వృథా చేసుకుంటున్నారు.ఫ్రాన్స్ ప్రభుత్వం 15 ఏళ్లలోపు పిల్లలు సోషల్? మీడియాకు దూరంగా ఉండేలా నిషేధిస్తామని ఆ దేశ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ తెలిపారు. పిల్లలపై సోషల్ మీడియా దుష్ప్రభావాన్ని తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకుంటున్నామన్నారు.చాలా మంది బాలలు చదువుల కోసం, వినోదం కోసం సెల్?ఫోన్?లను వినియోగిస్తున్నారు. ఇటీవల కాలంలో అధిక శాతం మంది ఇళ్లలో వైఫై సౌకర్యం కల్పించడంతో వీటి వినియోగం మరింత పెరుగుతోంది. కరోనా సమయంలో ఆన్‌లైన్ క్లాస్?లతో స్మార్ట్?ఫోన్?లకు అలవాటైన విద్యార్థులు పాఠశాల నుంచి ఇంటికి రాగానే ఫోన్ పట్టుకునే ఉంటున్నారు. తల్లిదండ్రులు హెచ్చరించినప్పటికీ పెడచెవిన పెడుతున్న ధోరణి క్రమంగా పెరుగుతోంది.ఎక్కువసేపు ఫోన్ వాడటం వల్ల శరీర ఒత్తిడి పెరుగుతుందని, ఇది క్రమరహిత హృదయ స్పందన రేటుకు దారితీస్తుందని, హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుందని పరిశోధనలో తేలింది. ముఖ్యంగా "నోమోఫోబియా" వంటి పరిస్థితి – అంటే, ఫోన్ నుండి దూరంగా ఉన్నప్పుడు నాడీగా లేదా ఆందోళనగా అనిపించడం వల్ల గుండెపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. స్మార్ట్‌ఫోన్ నుండి వెలువడే నీలి కాంతి నిద్ర నాణ్యతను కూడా ప్రభావితం చేస్తుంది. ఇది గుండె ఆరోగ్యానికి ముఖ్యమైనది.వేగవంతం చేయడం, రక్తపోటును పెంచడం, హృదయనాళ వ్యవస్థను ప్రభావితం చేయడం ప్రారంభిస్తుంది. మనస్సు పదే పదే ఒత్తిడికి గురైనప్పుడు, శరీరం పోరాటం లేదా పారిపోయే ప్రతిచర్య చురుకుగా మారుతుంది. ఇది హృదయ స్పందనను వేగవంతం చేస్తుంది.నోమోఫోబియా అంటే నో మొబైల్ ఫోన్ ఫోబియా అనేది ఒక వ్యక్తి ఫోన్ లేకుండా భయం, విశ్రాంతి లేకపోవడం వంటి లక్షణాలను అనుభవించే పరిస్థితి. ఈ ఆందోళన నేరుగా మీ నాడీ వ్యవస్థను ప్రభావితం చేస్తుంది. దీని కారణంగా, హృదయ స్పందన పెరుగుతుంది. హృదయ స్పందన రేటు సక్రమంగా మారవచ్చు. ఈ పరిస్థితి చాలా కాలం పాటు కొనసాగితే, గుండె జబ్బుల ప్రమాదం పెరుగుతుంది.రోజుకు 5 గంటలకు పైగా స్మార్ట్‌ఫోన్‌లను ఉపయోగించే వారిలో తక్కువ హృదయ స్పందన రేటు వేరియబిలిటీ ఉందని యూరోపియన్ అధ్యయనం వెల్లడించింది. ఇది గుండె ఆరోగ్యానికి ప్రతికూల సంకేతం. అమెరికాలో కూడా జరిగిన కార్డియాలజీ సమావేశంలో నిపుణులు డిజిటల్ ఒత్తిడి కారణంగా గుండె జబ్బుల ప్రమాదం కొత్త తరంలో వేగంగా పెరుగుతోందని చెప్పారు.నిజానికి బ్రిటన్ కంటే ముందు భారత్‌లో పిల్లలు స్మార్ట్‌ఫోన్ల వాడడంపై కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరముంది. ఇందుకు తల్లిదండ్రుల ఆందోళనను, సూచనలను పరిగణలోకి తీసుకొని చట్టాన్ని రూపొందించాలి. స్మార్ట్‌ఫోన్ల వ్యసనం మన పిల్లల బాల్యాన్ని, మన సమాజ భద్రతను నాశనం చేయకముందే ప్రభుత్వాలు తక్షణమే స్పందించాల్సిన అవసరముంది. సెల్?ఫోన్?కు బానిసలుగా మారే వారు ఎక్కువ మందితో అంతగా కలిసిపోలేరు. సోషల్ మీడియా ప్రపంచంలోనే ఉండేవారు నిజమైన లోకంలో జీవించలేరు. పక్కనున్న రిలేటివ్స్, ఫ్రెండ్స్?ను కలవాలనే ఆసక్తి తగ్గిపోతుంది. ఎవరితోనూ మనసు విప్పి మాట్లాడలేరు. భావాలను కూడా వ్యక్తం చేయలేరు. మానసిక ఎదుగుదల కూడా తగ్గిపోయేటువంటి అవకాశాలు ఉంటాయి' అని గోదావరిఖనికి చెందిన మానసిక వైద్య నిపుణులు రవివర్మ తెలిపారు.

# డిజిటల్ అరెస్టు పేరుతో వచ్చే కాల్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**సైబర్ నేరగాళ్ళు చేసే మోసాలు అటువంటి వాటిని ఎవరు నమ్మవద్దు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**



కర్నూలు, సెప్టెంబర్ 19 (శ్రీచక్ర): డిజిటల్ అరెస్టు పేరుతో సైబర్ నేరగాళ్ళు పోలీసులమని , సీబీఐ అధికారులమని లేదా ఇతర ప్రభుత్వ అధికారులుగా నటిస్తూ వీడియో కాల్స్ చేస్తూ మీ మీద కేసు నమోదైందని, గంజాయి, డ్రగ్స్ కేసుల్లో ఇరుక్కున్నారని, మీరు అక్రమ కార్యకలాపాల్లో పాల్గొన్నారని, మీ పేరు మీద కోరియర్ వచ్చిందని అందులో డ్రగ్స్ ఉన్నాయని లేదా మీ సిమ్/బ్యాంక్ ఖాతా కు వాడబడిందని వచ్చే కాల్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శుక్రవారం కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ విజ్ఞప్తి చేశారు. డిజిటల్ అరెస్టు పేరుతో కాల్స్ వచ్చి మోసపోయామని సోమవారం జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో బాధితులు జిల్లా ఎస్పీకి విన్నవించారన్నారు. పోలీసులు ఎప్పుడూ వీడియో, ఆడియో కాల్స్ చేయరన్న విషయం గ్రహించాలన్నారు. ఎవరికీ కూడా వీడియో కాల్ ద్వారా అరెస్టు గురించి సమాచారం చెప్పడం పోలీసుల పని కాదన్నారు. అసలైన అధికారులు బ్యాంక్ ఖాతా / ఆధార్ / ఓటీపీ అడగరన్నారు. కేసులో సహాయం చేస్తామని, నమ్మించి, తాము సూచించిన బ్యాంకు ఖాతాకు భారీగా నగదు పంపాలని కోరుతారన్నారు. తమతో మాట్లాడిన వివరాలను ఎవ్వరికీ తెలపకుండా ఉండాలని తమ బ్యాంకు ఖాతాను రిజర్వు బ్యాంకు సహకారంతో పరిశీలించాల్సి ఉందని, వివరాలు సేకరించి, తమ యొక్క బ్యాంకు ఖాతాలలో ఉన్న డబ్బును కాజేస్తారన్నారు. 1 కర్నూలు జిల్లా , ఆదోని పట్టణానికి చెందిన ఒక వ్యక్తి కి వీడియో కాల్ వచ్చింది. అతనికి కాల్ చేసిన ఒక వ్యక్తి తాను సిబిఐ అధికారిగా పరిచయం చేసుకొని మీ పేరు మీద డ్రగ్స్ కేసు నమోదైందని , భయభ్రాంతులకు గురిచేసి , కేసు పరిష్కారం కోసం వెంటనే వారి చెప్పిన బ్యాంకు ఖాతాలోకి రూ. 1 లక్ష 25 వేలు జమ చేయాలని తెలిపాడు. ఆ మాటలు నమ్మి డబ్బులు పంపి మోసపోయాడు. కర్నూలు పట్టణానికి చెందిన గృహిణి కి ఓ వ్యక్తి నుంచి కాల్ వచ్చింది . అతను పోలీసు అధికారి అని చెప్పి , మీ పేరు మీద బ్యాంక్ అకౌంట్ మిస్‌యూజ్ అయిందని ఆరోపించాడు.ఆమెకు ఓ లింక్ పంపి, అందులో ఆధార్, బ్యాంక్ డీటెయిల్స్, ఓటీపీ ఇవ్వాలని చెప్పాడు. భయంతో ఆమె అన్ని వివరాలు ఇచ్చేసింది. కొన్ని నిమిషాల్లోనే ఆమె బ్యాంక్ ఖాతా నుండి రూ. 78 వేలు మోసపోయింది. ఎవరైనా తెలియని వ్యక్తులు కాల్ చేసి భయభ్రాంతులకు గురి చేస్తే అటువంటి ఫోన్ నెంబర్లను బ్లాక్ చేసి ఆ సమాచారాన్ని స్థానిక పోలీసు స్టేషన్ లోగాని లేదా సైబర్ ల్యాబ్ పోలీసులకు గాని సమాచారం అందించాలన్నారు. ఈ తరహా నేరాల్లో ఎవరైనా నగదును పోగొట్టు కొన్నట్లయితే ఒక గంటలోపే 1930 కు లేదా నేషనల్ సైబరు క్రైం పోర్టల్లో https://cybercrime.gov.in కు రిపోర్టు చేయాలన్నారు. సైబర్ నేరం జరిగిన గంటలోపే ఫిర్యాదు చేస్తే సైబర్ నేరగాళ్లు దోచుకున్న సొమ్మునంతా తిరిగి రికవరీ చేసి ఇప్పించేందుకు పోలీసులకు అవకాశం ఉంటుందని, గంటలోపే అప్రమత్తతే కీలకమని దాన్ని గోల్డెన్ అవర్ అని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# న్యూడ్ వీడియో కాల్స్ తో మోసం

**నగదు, బంగారం, కారు స్వాధీనం-ముగ్గురు అరెస్ట్**






కర్నూలు, సెప్టెంబర్ 19 (శ్రీచక్ర): న్యూడ్ వీడియో కాల్స్ తో మోసం చేసిన ముగ్గురు నిందితులను కర్నూలు 2 వ పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం ఇందుకు సంబంధించిన వివరాలు సీఐ నాగరాజ రావు మీడియాకు వెల్లడించారు. చిక్కిరి మల్లేశ్, వయస్సు 27 సం,, తండ్రి పేరు చిక్కిరి సత్తయ్య, ఇంటి నంబరు-3-138, బలరాం నగర్, కల్వకుర్తి టౌన్ మరియు మండలము, నాగర్ కర్నూలు జిల్లా, తెలంగాణ రాష్ట్రము, 2) పెరుమాళ్ల మేరీ, వయస్సు 26 సం,, భర్త పేరు చిక్కిరి మల్లేశ్, తండ్రి పేరు పెరుమాళ్ల రామస్వామి, ఇంటి నెంబర్ 3-138, బలరాం నగర్, కల్వకుర్తి గ్రామము మరియు మండలము, నాగర్ కర్నూలు జిల్లా, తెలంగాణ రాష్ట్రము, 3) నా పేరు మొల్గరి మల్లిక ఏ లిల్లీ, వయస్సు 33 సం,, భర్త: మొల్గరి మల్లేశ్, సొంత ఊరు కమ్మ గూడెం, మర్రిగూడ మండలం, నల్గొండ జిల్లా, ప్రస్తుతము కల్వకుర్తి గ్రామము మరియు మండలము, నాగర్ కర్నూలు జిల్లా, తెలంగాణ రాష్ట్రము. పై తెలిపిన ముద్దాయిలు అందరూ కలిసి, అక్రమంగా డబ్బులు సంపాధించాలనే కుట్ర పన్ని, సంయుక్త రెడ్డి పేరుతో ఒక ట్విట్టర్ అక్కౌంట్ ఓపెన్ చేసి, న్యూడ్ వీడియో కాల్స్ పేరుతో ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తూ, అలాగే కర్నూలు టౌన్ లోని ఒక వ్యక్తిని కూడా ట్రాప్ చేసి న్యూడ్ వీడియో కాల్స్ మాట్లాడి, విలువైన పొలాలు తక్కువ దరకే అమ్ముతాము అని నమ్మించి పలు దఫాలుగా ఫిర్యాది ని మరియు అతని కుటుంబ సభ్యులను చంపుతాము అని బెదిరించి, బలవంతంగా ఫిర్యాది నుండి సుమారుగా రూ.3,80,00,000/- (అక్షరాల మూడు కోట్ల ఎనబై లక్షల రూపాయలు) అక్రమ వసూళ్లు చేసుకుని, అందులో నుండి రూ.41,26,000/- (అక్షరాల నలబై ఒక్క లక్షల ఇరవై ఆరు వేల రూపాయలు) విలువ కలిగిన రెండు కార్లు, ఒక మోటార్ సైకల్ మరియు బంగారు ఆభరణాలు వస్తువులను కొని, మిగిలిన డబ్బులు రూ.33,874,000/- (అక్షరాల మూడు కోట్ల ముప్పై ఎనిమిది లక్షల డెబ్బై నాలుగు వేల రూపాయలు) లను ముగ్గురు కలిసి జల్సాలకు వాడుకున్నారు.పై తెలిపిన ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడము అయినది. కావున ఎలాంటి మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ హెచ్చరించారు.

## టీడీపీ లోకి చేరిన వైసీపీ కార్యకర్తలు



మంత్రాలయం , సెప్టెంబర్ 19(శ్రీచక్ర) : కోసిగి మండలానికి చెందిన వైసీపీ కార్యకర్తలు మాజీ సర్పంచ్ గౌల్లా వెంకటేష్ , వందగల్ గోవిందు ,కురువ కృష్టప్ప , కురువ సుబ్బయ్య , హరిజన ఉలిగయ్య , భీమా, మైనారిటీ రజ్జు , కురువ లింగప్ప , హరిజన వీరేష్, రాఘవేంద్ర, పల్లెపాడు నరసింహ,వెంకటేష్, ఖాసీం, నబిసాబ్, శంకర్, భూంపల్లి సిద్ధాప్ప, బీరప్ప, హరిజన ఎల్లప్ప,కంకన్న,రామయ్య మరియు 30 కుటుంబాలశుక్రవారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలోని తెదేపా పార్టీ కార్యాలయంలో టీడీపీ లోకి చేరారు. వారికి మంచాల సొసైటీ చైర్మన్ ఎన్. రామకృష్ణ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ లో చేరిన వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న రాష్ట్రాభివృద్ధికి ఆకర్షితులై , టీడీపీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి పని తీరు చూసి టీడీపీలో చేరడం జరిగిందన్నారు.వైసీపీలో కొన్నేళ్లుగా పనిచేస్తున్నా ఎలాంటి గుర్తింపు లేదన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లికార్జున, అయ్యప్ప, చిన్నారయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ నిత్యానంద,నారాయణ,పాల్గొన్నారు.

## సహకార పరపతి సొసైటీ ద్వారా అన్నదాతలకు కొత్త రుణాలు మంజూరు,




పెద్దకడబూరు, సెప్టెంబర్, 19 (శ్రీ చక్ర):- పెద్దకడుబూరు మండల కేంద్రంలోని సహకార పరపతి సంఘ సొసైటీకి 2025 - 2026వ సంవత్సరమునకు దీర్ఘకాలిక రుణాలు ఒక కోటి రూపాయలు, క్రాప్ లోన్ లో కింద 10 లక్షల రూపాయలు మంజూరు అయినట్లు సహకార సొసైటీ చైర్మన్ మీసేవ ఆంజనేయులు తెలిపారు. అవసరమైన రైతులు తగు పత్రాలను తెచ్చి రుణ సౌకర్యం పొందవచ్చునని తెలియజేశారు. 2016 నుండి ఉన్న మొండిబకాయలు సుమారు 34 లక్షల రూపాయలు ఉన్నాయని వాటిని వెంటనే చెల్లించాలని లేనిచో లీగల్ యాక్షన్ సెక్షన్ 71 కింద చర్యలు తీసుకుంటామని రైతులకు సూచించారు. స్వల్పకాలిక రుణాలు బకాయి పడిన రైతులు సకాలంలో వడ్డీ చెల్లించి సహకార సొసైటీ బ్యాంకుకు వచ్చి రెన్యువల్ చేసుకోవాల్సిందిగా చేశారు. అలాగే మండల వ్యవసాయ శాఖ అధికారి ద్వారా యూరియాను ఇండెంట్ పెట్టడం జరిగిందని తెలిపారు. యూరియా వచ్చిన వెంటనే కాంప్లెక్స్ ఎరువులతో పాటు యూరియాను కూడా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

## ఓబుళాపురం మైనింగ్ కేసులో కీలక పరిణామం.. అక్రమాలను తేల్చేందుకు కమిటీ ఏర్పాటు!

ఓబుళాపురం మైనింగ్ అక్రమాల వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. లీజు సరిహద్దులు గుర్తించి ఎంతమేర అక్రమ మైనింగ్ చేశారో తేల్చేందుకు సుప్రీంకోర్టు ఓ కమిటీని ఏర్పాటు చేసింది. రిటైర్డ్ జడ్జి సుధాంశు ధులియా నేతృత్వంలో ఈ కమిటీని ఏర్పాటు చేయాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని ధర్మాసనం శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను జనవరికి వాయిదా వేసింది.గతంలో ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సీజేఐ ధర్మాసనం ఇవాళ విచారణ జరిపింది. ఈ సందర్భంగా ఏడుగురు సభ్యులతో కమిటీని నియమిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కమిటీ సభ్యులుగా కేంద్ర పర్యావరణ సాధికార కమిటీ నుంచి ఒకరు ఉండనున్నారు.

# శ్రీవారి బ్రహ్మోత్సవాలకు సూక్ష్మ-క్షేత్రస్థాయిలో ప్రణాళికలు

**భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తిటీటీడీ ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్**



తిరుపతి,సెప్టెంబర్ 19(శ్రీచక్ర):తిరుమల పవిత్రత కాపాడటమే కాకుండా సాధారణ భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించడం ముఖ్య లక్ష్యంగా పని చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శ్రీవారి బ్రహ్మోత్స వాలకు సూక్ష్మ, క్షేత్రస్థాయి ప్రణాళికలు రూపొందించి భక్తులకు ఇబ్బంది తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ తెలిపారు.తిరుమల అన్నమయ్య భవన్ లో ఆయన టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరితో కలిసి శుక్రవారం జిల్లా అధికారులు, పోలీసు అధికారులు,టీటీడీ వివిధ విభాగాధిపతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ బ్రహ్మోత్సవ ఏర్పాట్లను వివరించారు.సమావేశంలోని ముఖ్యాంశాలు చర్చించారు.అందులో 2025 సాలకట్ల బ్రహ్మోత్సవాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.జిల్లా పాలన, పోలీసులతో కలిసి సూక్ష్మ- క్షేత్రస్థాయి ప్రణాళికలు,భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చినప్పటికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా పాల్గొనగలిగేలా సమన్వయంతో ఏర్పాట్లు,ఇప్పటికే కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, ఆభరణాల శుభ్రత, వాహనాల ట్రయల్ రన్ పూర్తి,ఉదయం 8 నుండి 10 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహన సేవలు. సాయంత్రం 6.30 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు గరుడసేవ,ధ్వజారోహణం రోజు (సెప్టెంబర్ 24) రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు పట్టువస్త్రాలు సమర్పణ,సెప్టెంబర్ 25న పిఏసి-5ను ప్రారంభం,సివిల్ ఇంజినీరింగ్ పనులకు రూ.9.50 కోట్లు, విద్యుద్దీపాలంకరణకు రూ.5.50 కోట్లు కేటాయింపు. దాతల విరాళాల ద్వారా రూ.3.50 కోట్లతో పుష్పాలంకరణ,పుష్పాలం కరణకు 60 టన్నుల పుష్పాలు వినియోగం,బ్రహ్మోత్సవ రోజుల్లో సిఫార్సు లేఖల ద్వారా గదుల కేటాయింపులు రద్దు,ఈ సమయంలో 3500 గదులు ఆఫ్‌లైన్‌లో సాధారణ భక్తులకు మాత్రమే కేటాయింపు,భక్తులు వాహన సేవలు, సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించేందుకు ఈ ఏడాది 36 ఎల్‌ఈడీ స్క్రీన్లు ఏర్పాటుపై చర్చించారు. అలాగే 1.16 లక్షల ప్రత్యేక దర్శన టికెట్లు, రోజూ 25 వేల సాలాట టోకెన్లు (గరుడసేవ మినహా) విడుదల. అన్ని ప్రివిలేజ్ దర్శనాలు రద్దు,వీఐపీ బ్రేక్ దర్శనం స్వయంగా విచ్చేసే ప్రోటోకాల్ ప్రముఖులకే పరిమితం,రోజూ 8 లక్షల లడ్డూలు బఫర్ స్టాక్,20 హెల్ప్ డెస్కులు ఏర్పాటు. ప్రతి గ్యాలరీలో భక్తుల అభిప్రాయాలను సేకరించేందుకు శ్రీవారి సేవకులు ప్రత్యేకంగా నియామకం,గరుడసేవ రోజున భక్తులకు 14 రకాల వంటకాలు. మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం కేంద్రంలో రోజూ ఉదయం 8 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు అన్నప్రసాద వితరణ,తిరుమలలో 24 ప్రాంతాల్లో సుమారు 4000 వాహనాలకు పార్కింగ్ ఏర్పాట్లు,తిరుపతిలో అలిపిరి లింక్ బస్‌స్టాండ్, నెహ్రూ మున్సిపల్ గ్రౌండ్, ఇస్కాన్ గ్రౌండ్, ఎస్వీ మెడికల్ కాలేజ్ గ్రౌండ్, భారతీయ విద్యాభవన్ గ్రౌండ్, దేవలోక్, ఏపీ టూరిజం ఓపెన్ ఏరియాల్లో మొత్తం 5250 ద్విచక్ర వాహనాలకు, 2700 కార్లకు పార్కింగ్ స్థలం కేటాయింపు,పార్కింగ్ ప్రదేశాల నుండి తిరుమలకు ఆర్టీసీ బస్సులు. ట్రిప్పులు తిరిగేందుకు ఏర్పాట్లు,2000 మంది టీటీడీ భద్రతా సిబ్బంది, 4700 పోలీసు సిబ్బంది, 450 సీనియర్ అధికారులు విధులు,3500 మంది శ్రీవారి సేవకుల ద్వారా భక్తులకు సేవలు,3000 సీసీ కెమెరాలు కమాండ్ కంట్రోల్ రూమ్‌తో అనుసంధానం,పారిశుద్ధ్యం కోసం 2300 సిబ్బందితో పాటు, 960 మంది అదనపు సిబ్బంది నియామకం,కల్యాణకట్టలో భక్తుల తలనీలాల సమర్పణకు అందుబాటులో 1150 మంది క్షురకులు,గతంలో ఎన్నడూ లేని విధంగా 28 రాష్ట్రాల ప్రదర్శనలు,గరుడసేవ రోజున 20 రాష్ట్రాల నుండి వచ్చిన 37 బృందాలు సంప్రదాయ, ఆధ్యాత్మిక కళారూపాల ప్రదర్శన,భక్తులకు వైద్య సేవలు అందించేందుకు 60 డాక్టర్లు, 60 మంది పారా మెడికల్ సిబ్బంది,అత్యవసర వైద్య సేవలు అందించేందుకు 14 అంబులెన్స్ లు ఏర్పాటు. మున్సిపల్ కమిషనర్ మౌర్య, జేఈవో వీరబ్రహ్మం, ఎస్పీ సుబ్బరాయుడు, సిఈ తిరుమల ఏఎస్పీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కారుణ్య నియామకం కింద హోంగార్డు ఉద్యోగం

## నియామక పత్రం అందజేసిన సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ యం. మహేష్ కుమార్



కర్నూలు, సెప్టెంబర్ 19 (శ్రీచక్ర): ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందిన ఒక హోంగార్డు కుటుంబాని జిల్లా పోలీసుశాఖ అండగా నిలిచింది. విధి నిర్వహణలో ఉంటూ హోంగార్డు దాసరి మునిస్వామి (హెచ్ జి. నెం 38) అనారోగ్యంతో మార్చి 25 వ తేదిన మృతి చెందాడు. ఈయన కుమారుడు దాసరి పెద్ద స్వామి కి జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు కారుణ్య నియామకం కింద హోంగార్డు ఉద్యోగం ఇస్తూ నియామక ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సంధర్బంగా శుక్రవారం జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు హోంగార్డు నియామకం పత్రాన్ని జిల్లా పోలీసు కార్యాలయంలోని హోంగార్డు కమాండెంట్ ఆఫీసులో సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ శ్రీ యం. మహేష్ కుమార్ గారు మృతి చెందిన హోంగార్డు కుమారుడుకి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ భాస్కర్ రావు, హోంగార్డు డిఎస్పీ ప్రసాద్, ఆర్ ఐ జావేద్, జూనియర్ అసిస్టెంట్ కె. మాధవి రాణి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# దుర్గామాత నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు: నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్



కర్నూలు, సెప్టెంబర్ 18(శ్రీచక్ర): కర్నూలు నగరంలో అక్టోబర్ 3న జరగనున్న దుర్గామాత విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని శ్రద్ధగా, సక్రమంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన సంకల్‌బాగ్ వద్ద ఉన్న దుర్గా ఘాట్‌ను పరిశీలించారు. అక్కడ వెంటనే పెయింటింగ్ పనులు పూర్తి చేయాలని, ఘాట్ పరిసరాల్లో పారిశుద్ధ్యాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. అలాగే, ఘాట్ వైపు వచ్చే రహదారులపై ఉన్న విద్యుత్ దీపాలను మరమ్మత్తు చేసి వెలుగులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డా. విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, డీఈఈ గంగాధర్, ఏఈ వైష్ణవి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ రమేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# నేడు ఉచితంగా 6 వేల మొక్కల పంపిణీ: నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



కర్నూలు, సెప్టెంబర్ 19(శ్రీచక్ర): కర్నూలు నగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రజల భాగస్వామ్యంతో కీలక ఘట్టానికి సర్వం సిద్ధం చేశామని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రకృతి ప్రేమికులకు ఉచితంగా 6 వేల మొక్కలు అందిస్తున్నామని, పచ్చ సుంకేసుల / పెల్టోఫోరమ్, గుల్మోహర్ / ఎర్ర సుంకేసుల, కొండ తంగేడు, గంగరావి, సీతాఫలం, తపస్సి, కానుగ, జామ, వేప వంటి తొమ్మిది రకాల మొక్కలను అన్ని సచివాలయాల్లో అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర ? స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం లో భాగంగా, "హరిత ఆంధ్ర" పేరుతో శనివారం కర్నూలులోని అన్ని సచివాలయాల పరిధిలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉదయం 10 గంటలకు స్థానిక సచివాలయంలో మొక్కలు పొందవచ్చని, ఒకవేళ అక్కడ మొక్కలు అయిపోతే అశోక్ నగర్ పంప్ హౌస్ లేదా మున్సిపల్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని కమిషనర్ సూచించారు. అదేవిధంగా ప్రజలు తమ ఇళ్ళు, బాల్కనీలు, హాస్టళ్ల వంటి భవనాలపై మిద్దె తోటలు పెంచితే నగరపాలక సంస్థ తరపున బహుమతులు అందజేస్తామని, ఆసక్తి కలిగిన వారు స్థానిక సచివాలయంలో శానిటేషన్ కార్యదర్శిని సంప్రదించాలని కోరారు.

# కిడ్నీ ఇచ్చి 12 ఏళ్ల కుమార్తె ప్రాణాలు నిలబెట్టిన కన్నతల్లి

## రక్తం గ్రూపులు వేరైనా విజయవంతంగా కిడ్నీ మార్పిడి
## కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సల్లో సరికొత్త అధ్యాయం ప్రారంభించిన కర్నూలు కిమ్స్ హాస్పిటల్.
## రాష్ట్రంలో తొలిసారి పిల్లలకు ఇలాంటి మార్పిడి




కర్నూలు, సెప్టెంబర్ 19 (శ్రీచక్ర): ఆ పాప వయసు కేవలం పన్నెండేళ్లు. అభం శుభం తెలియని, ఆడుతూ పాడుతూ గడిపేసే ఆ వయసులో పాపకు పెద్ద కష్టం వచ్చింది. ఆమెకు కిడ్నీ సమస్య ఏర్పడింది. 2024 అక్టోబర్ నెలలో సహస్ర అనే ఈ బాలిక కాళ్ల వాపులు, ముఖం వాపు, ఆకలి లేకపోవడం లాంటి సమస్యలతో వచ్చింది. తొలుత ఆమెను నంద్యాలలో చూపిస్తే కిడ్నీ వైఫల్యం అని చెప్పారు. అక్కడ మందులతో చికిత్స చేసినా ఫలితం లేకపోవడంతో మెరుగైన చికిత్స కోసం కర్నూలు కిమ్స్ ఆస్పత్రికి పంపారు. తన కుమార్తె కష్టం చూసి ఆ తల్లి హృదయం తల్లడిల్లింది. తన కుమార్తె ప్రాణాలు కాపాడుకోవాలని తానే కిడ్నీ ఇచ్చేందుకు ఆమె సిద్ధమయ్యారు. అంతేకాదు.. సాధారణంగా కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు చేయాలంటే సమీప బంధువులే దానం చేయాలి, అందులోనూ రక్తం గ్రూపు ఒకటే అయి ఉండాలి, ఇంకా అనేక విషయాలు సరిపోవాలి. కానీ, ఆంధ్రప్రదేశ్‌లోనే తొలిసారిగా 12 ఏళ్ల పాపకు దాత-గ్రహీతల రక్తంగ్రూపు ఒకటి కాకపోయినా విజయవంతంగా కిడ్నీ మార్పిడి చేసి కర్నూలు కిమ్స్ ఆస్పత్రి చరిత్ర సృష్టించింది. కిమ్స్ ఆస్పత్రిలో కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్, ట్రాన్స్‌ప్లాంట్ ఫిజిషియన్ డాక్టర్ కె.అనంతరావు ఆమెను క్షుణ్ణంగా పరీక్షించారు. కిడ్నీ బయాప్సీ చేయగా దీర్ఘకాల కిడ్నీ వైఫల్యం ఉందని, అది నయం కాదని తేలింది. తొలుత డయాలసిస్ ప్రారంభించారు. చిన్నవయసు కావడంతో కిడ్నీమార్పిడి చేస్తే దీర్ఘకాలం పాటు బాగుంటుందని భావించారు. కిడ్నీ ఇచ్చేందుకు తల్లి ముందుకొచ్చారు. కానీ, ఇద్దరి రక్తంగ్రూపులు వేర్వేరు. పాపది బి పాజిటివ్ కాగా, తల్లిది ఏబీ పాజిటివ్. ఇలాంటి కేసులు చాలా హైరిస్కుతో కూడుకున్నవి. సాధారణంగా హైదరాబాద్, చెన్నై, బెంగళూరు లాంటి పెద్ద నగరాల్లోనే చేస్తారు. కర్నూలు కిమ్స్ ఆస్పత్రిలో పాపకు ప్రత్యేకమైన డీసెన్సిటైజేషన్ ప్రోటోకాల్ అమలుచేశాం. ముందుగా ప్రమాదకరమైన యాంటీబాడీలను తొలగించడానికి ప్లాస్మా మార్పిడిచేశాం. అలాగే యాంటీబాడీలు కొత్తగా ఉత్పత్తి కాకుండా మందులు వాడాం. శరీరంలో యాంటీబాడీల స్థాయి తగ్గగానే విజయవంతంగా కిడ్నీ మార్పిడి చేశాం. ఈ వైద్యబృందంలో నెఫ్రాలజిస్ట్ డాక్టర్ కె.అనంతరావు, ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్లు డాక్టర్ ఉమామహేశ్వరరావు, డాక్టర్ వై.మనోజ్‌కుమార్, డాక్టర్ కార్తీక్, డాక్టర్ పృథ్వి, ఎనస్థీషియన్లు డాక్టర్ బాలసుబ్రహ్మణ్యం, డాక్టర్ అఖ్తర్, డాక్టర్ శ్రుతి, డాక్టర్ భువనేశ్వరి, డాక్టర్ ఇందు పాల్గొన్నారు. కిడ్నీ మార్పిడి అనంతరం పాప కిడ్నీ బ్రహ్మాండంగా పనిచేస్తోంది.

అత్యాధునిక ప్రొసీజర్లు చేస్తాం: డాక్టర్ సునీల్ సేపూరి, సీఓఓ, కిమ్స్ ఆస్పత్రి"ఇకపై ఇలాంటి సంక్లిష్ట శస్త్రచికిత్సల కోసం రాయలసీమ వాసులు దూరప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదు. ఈ ప్రాంతంలో కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలకు 96% సక్సెస్ రేటుతో కిమ్స్ కర్నూలు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా మారింది. అత్యాధునిక ట్రాన్స్‌ప్లాంట్ టెక్నాలజీలను రాయలసీమకు తేవడం మాకు గర్వకారణం. ఈ ప్రాంతంలో కిడ్నీబాధితులు ఎవరూ వేరే ప్రాంతాలకు చికిత్స కోసం వెళ్లాల్సిన అవసరం రాకూడదన్నది మా లక్ష్యం. అత్యాధునికమైన, సురక్షితమైన కిడ్నీ మరియు కాలేయ మార్పిడిలు మన కిమ్స్ కర్నూలులోనే జరుగుతున్నాయి."

# ధర్మమార్గాన నడిచే వారికి దైవం తోడ్పాటు ఎప్పుడూ ఉంటుంది డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే

## నందికొట్కూరులో ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు





నందికొట్కూరు, సెప్టెంబర్ 19(శ్రీచక్ర): ధర్మమార్గాన నడిచే వారికి దైవం యొక్క తోడ్పాటు ఎప్పుడూ ఉంటుందని, దైవము, ధర్మము వేరుకాదని, ధర్మాన్ని ఆచరించడమే దైవాన్ని ఆశ్రయించినట్లుఅని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో నందికొట్కూరు పట్టణం, సాయిబాబాపేటలోని శ్రీ భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు లక్ష్మణ స్వామి, శేషస్వామి ఆధ్వర్యంలో మహిళలతో సామూహికంగా లక్ష్మీ అష్టోత్తరం, గోమాతకు పూజలు శాస్త్రోక్తంగా నిర్వహింప చేశారు. ముందుగా మూడురోజుల పాటు జి. బలరామాచార్య చేసిన ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజనలు భక్తులను ఎంతగానో అలరింపచేశాయి. ఈ కార్యక్రమంలో శ్రీగణేష్ ధార్మిక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బైసాని నారాయణ శ్రేష్ఠి, ఎస్.రామిరెడ్డి, అధ్యక్షులు ఈపూరి ఓంకారమయ్య, కార్యదర్శి మాకా రాజశేఖర్, కోశాధికారి చింతా వెంకట శేషయ్య, కమిటీ సభ్యులు సురేష్ గుప్తా, న్యాయవాది సత్యనారాయణ, సాయిరాం విద్యాసంస్థల అధినేత సుధాకర్ రెడ్డి, స్కాలర్స్ పాఠశాల కరస్పాండెంట్ కాళ్ళూరి లక్ష్మి, బండారు శేషయ్య, యం. వెంకటస్వామి, కె. శివకోటయ్య, కె. రామకృష్ణ చారి, ఎస్. రమణ, తితిదే ధర్మ ప్రచారమండలి సభ్యులు ఎ. శివశంకర రెడ్డి, పి.రామచంద్రుడు, భజన మండలి అధ్యక్షులు తేజశ్వరి, డోలక్ మాష్టరు శ్రీను, జయరామిరెడ్డి, రమేశ్ రెడ్డి, సువర్ణమ్మతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కర్నూలులో బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి హౌస్ అరెస్ట్

## మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే కాటసాని





కర్నూలు, సెప్టెంబర్ 19(శ్రీచక్ర): రాష్ట్రం లోని మెడికల్ కళాశాల లను ప్రైవేట్ పరం చేస్తున్న మొత్తం విధానాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్సీపీ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నంద్యాల మెడికల్ కాలేజీ సందర్శన కోసం వెళ్తున్న నంద్యాల జిల్లా వైయస్సార్సీపి యువజన విభాగం మరియు విద్యార్థి విభాగం వారిని అన్యాయంగా ఎక్కడి అక్కడ అరెస్ట్ చేయడం జరిగింది. శుక్రవారం అందులో భాగంగా బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిని కర్నూలు లోని ఆయన నివాసంలో హౌస్ అరెస్టు చేయగా వారికి మద్దతు తెలిపిన అనంతరం మీడియాతో మాట్లాడిన వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు,పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి. మెడికల్ కళాశాల ను ప్రైవేటు పరం చేయడం దారుణం,కూటమి ప్రభుత్వం నిర్ణయాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం.ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేసేందుకు టెండర్లు పిలిచారు. ప్రైవేట్ వ్యక్తులతో చంద్రబాబు ప్రేమ ఉంది. కాబట్టి వాటి వారికి అప్పగించేందుకు కుట్రలు చేస్తున్నారు. సామాన్య ప్రజలకు ప్రభుత్వ వైద్య విద్యను దూరం చేస్తున్నారు. ప్రైవేట్ పరం చేయడంతో వాటిని సిట్లు ను అమ్ముకుంటున్నారు. ప్రతి పేదవారికి ఉచిత వైద్య సేవలు అందాలంటే మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణను ఆపాలి, తెలుగుదేశం పార్టీ నేతల మేలు కోసం ఈ నిర్ణయం తీసుకున్నారు. 1995 ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన రెండు రూపాయల కీలో బియ్యాన్ని 3 రూపాయలు చేశారు. తాము మంచి చేస్తున్నామని చెప్పిన చంద్రబాబు మెడికల్ కళాశాలలను ఎందుకు ప్రైవేట్ పరం ఎందుకు చేస్తున్నారు. కర్నూలులో బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిని హౌస్ అరెస్ట్ చేయడం తీవ్ర అన్యాయం. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చంద్రబాబు నిర్ణయాన్ని ఖండిస్తున్నాం. నిరసన కార్యక్రమాన్ని నిర్వసిస్తామంటే పోలీసులు అడ్డుకున్నారు.ఉదయం నుండి హౌస్ అరెస్ట్ చేయడం దారుణం, ప్రజలకు చూపాల్సిన భాద్యత ప్రతిపక్ష పార్టీ ఉంది. దానిని కూటమి ప్రభుత్వం అడ్డుకుంటుంది. కూటమి ప్రభుత్వం ప్రశ్నించే హక్కులను కాలరాస్తుంది. ప్రజాస్వామ్యాన్ని కూని చేసే విధంగా కూటమి ప్రభుత్వం వ్యహరిస్తుంది. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు తాము పోరాటం చేస్తున్నాం. పేద ప్రజలకు అన్యాయం జరిగితే తాము ఊరుకోం, తమ మాటను విస్మరిస్తే ఉద్యమాలు చేస్తాం. సంపద సృష్టిస్తాను సంక్షేమ పథకాలు అందిస్తామని చెప్పి మోసం చేస్తున్నారు. 2 లక్షల కోట్లు రూపాయలు చంద్రబాబు ఎందుకు అప్పు చేశారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చే పథకాల కంటే అంతకన్న సంక్షేమ పథకాలు ఇస్తామని చెప్పి ఏమి ఇవ్వడం లేదు అని వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు.

# కర్నూలు జిల్లా నూతన కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి



కర్నూలు, సెప్టెంబర్ 19(శ్రీచక్ర): కర్నూలు జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే శ్కాటసాని రాంభూపాల్ రెడ్డి.

# "చట్టం దృష్టిలో అందరికీ న్యాయ సహాయము" పై పోటీలు




కర్నూలు లీగల్, సెప్టెంబర్ 19 (శ్రీ చక్ర) : జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో "చట్టం దృష్టిలో అందరికీ న్యాయ సహాయము" అనే అంశంపై పోటీలు నిర్వహిస్తున్నామని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి బి.లీల వెంకట శేషాద్రి తెలిపారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాలో నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (ఔంబూం) "చట్టం దృష్టిలో అందరికీ న్యాయ సహాయము" అనే ఏకీకృత థీమ్‌తో నేషనల్ ఫోటోగ్రఫీ, ఆర్ట్ షోకేస్‌ను ప్రారంభించిందని అన్నారు. కావున యువత, విద్యార్థులు, న్యాయ వాదులు, ప్యానెల్ న్యాయవాదులు, ప్యారా లీగల్ వాలెంటీర్ల నుండి ఫోటోగ్రఫీ, పెయింటింగ్, స్కెచ్ మరియు వీడియోలను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. అక్టోబర్ 3వ తేదీలోగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థకి తమ నామినేషన్ లను పంపుకోవాల్సిందిగా కోరారు.

# కందులపాలెంలో బిజెపి శ్రేణులు సేవా పక్వాడ్






రామచంద్రపురం,సెప్టెంబర్19( శ్రీచక్ర)ప్రధానిమోదీపుట్టినరోజు పురస్కరించుకొని సేవా పక్వాడ కార్యక్రమాలలో భాగంగా రెండోరోజు రామచంద్రపురం మండలంకందులపాలెం గ్రామంలో మండల బిజెపి అధ్యక్షుడు ఆకేటి శ్రీకృష్ణ, మండల బిజెపి సేవా పక్వాడ కన్వీనర్ హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు,జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు వాద్రేవు వెంకటరావు, మండల బిజెపి ఓ.బి.సి మోర్చా అధ్యక్షుడు ఇంధన సత్యనారాయణ తదితర బిజెపి నాయకుల ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కందులపాలెం పి.ఏ.సి.ఎస్ అధ్యక్షులు వైట్ల శ్రీనివాసరావు (రాజబాబు) తదితర కూటమి నాయకులచే సామాన్యులకు అందుబాటులో ఉండేల జి.ఎస్.టి తగ్గించిన సందర్భంగా ప్రధాని మోదీ, దేశ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు కృతజ్ఞతలు తెలియజేస్తూ వారి చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. గురువారం కందులుపాలెంలో జరిగిన "స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్" ఆరోగ్య శిబిరాన్ని సందర్శించి, ఆ గ్రామంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సూపరింటెండెంట్ ప్రవీణ్‌కి కూటమి నేతలు శుభాకాంక్షలు.



రామచంద్రపురం, సెప్టెంబర్ 19( శ్రీచక్ర)రామచంద్రపురం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ పుట్టినరోజు వేడుకని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని కూటమి నాయకులు మంత్రి తండ్రి వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పలువురు కూటమి పార్టీ నాయకులు ఆసుపత్రికి వెళ్లి డాక్టర్ ప్రవీణ్ ను దుస్సాలువాతో సత్కరించి, కేకు కోసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆసుపత్రి కి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో డాక్టర్ ప్రవీణ్ విశేషంగా కృషి చేస్తున్నారని ఈ సందర్భంగాప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు గొల్లపల్లి కృష్ణ, కడియాల రాఘవన్, చందమామ వాసు, కంచుమర్తి బాబురావు, శ్రీనివాస్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రపురం సబ్ జైలు పరిశీలన



రామచంద్రపురం, సెప్టెంబర్ 19 (శ్రీచక్ర)రామచంద్రపురం పట్టణంలో గల సబ్ జైలును జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సెక్రటరీ ఎన్. శ్రీలక్ష్మి గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా రిమాండ్ లో ఉన్న ఖైదీలకు అందుతున్న ఆహార పదార్థాలు,తాగునీరు తదితర సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. రిమాండ్ లో ఉన్న వారికి న్యాయవాదిని పెట్టుకునే ఆర్థిక స్తోమత లేని వారికి ఉచితంగా న్యాయ సహాయం అందిస్తామని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సబ్ జైల్స్ అధికారి ఎల్.రంగస్వామి, రామచంద్రపురంసబ్ జైలు సూపరిండెంట్ కె. వెంకటేశ్వరరావు, న్యాయవాది పి.వి. ఎస్.జానకి, లోక్ అదాలత్ సిబ్బంది సుభాషిణి, పేరా లీగల్ వాలంటీర్ ఎం. జ్యోత్స్న దేవి, పాల్గొన్నారు.

# శ్రీలంకలో నిర్బంధం మత్స్యకారుల కుటుంబాలకు భరోసా

### బాధితుల కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ





కాజులూరు, సెప్టెంబర్ 19( శ్రీచక్ర)శ్రీలంకలో నిర్బంధంలో ఉన్న మత్స్యకార కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబాలకు భరోసా ఇవ్వడంతో పాటు నిత్యవసర సరుకులను అందజేసి ధైర్యం చెప్పిన టిడిపి నాయకులు చింతపల్లి అర్జున్, తోపాటు పలువురు కూటమి చెందిన నేతలు రామచంద్రపురం నియోజకవర్గం మసకపల్లిలో జరిగింది. ఈ మేరకు గురువారం శ్రీలంకలో నిర్బంధంలో ఉన్న కాకినాడకు చెందిన నలుగురు మత్స్యకారులలో రెండు కుటుంబాలు రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయాన్ని సంప్రదించి, తమ కుటుంబ సభ్యుల క్షేమం గురించి ఆందోళన వ్యక్తం చేశాయి.ఈ నేపథ్యంలో రాజ్యసభ ఎంపీ సతీష్ బాబు ఢిల్లీ లో ఉన్న సంబంధిత అధికారులతో మాట్లాడి వారి తాజా క్షేమ సమాచారం కుటుంబ సభ్యులకి తెలియజేశారు. సెప్టెంబర్ 12వ తేదీన జాఫ్నా కాయ్ట్స్ కోర్టు, ఈ నలుగురు మత్స్యకారులను వారి పడవతో సహా విడుదల చేయాలని, భారత దేశ సముద్ర జలాల సరిహద్దు వరకు విడిచిపెట్టేలా శ్రీలంక నౌకదళానికి ఆదేశాలు జారీ చేస్తూ ఈనెల 26వ తేదీ లోపు అమలు జరిగేలా చూడాలని సూచించారు. ఈ మొత్తం ప్రక్రియను శ్రీలంక రక్షణ మంత్రిత్వశాఖ ద్వారా పర్యవేక్షణ చేస్తూ, మత్స్యకారులు వీలైనంత త్వరగా సురక్షితంగా తిరిగి రావడానికి ఆయన చర్యలు చేపట్టి నట్లు టిడిపి నేత అర్జున్ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా గురువారంజరిగిన విషయాలను మసకపల్లి గ్రామస్తులు కే. నూకరాజు, సావిత్రి నగర్ కు చెందిన చింతా నాగేశ్వరావు కుటుంబాలకు రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయ సిబ్బంది తెలియజేసి, నిత్యవసర వస్తువులను అందజేసి వారికీ మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొట్ట మొదట అరెస్ట్ చేసినప్పుడు ధైర్యం చెప్పింది అదేవిధంగా నేడు సహాయం చేసి సమాచారాన్ని అందజేసింది రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు సిబ్బందే అని ఈసందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేసారు ఈ కార్యక్రమం లో తెలుగుదేశం నాయకులు చింతపల్లి అర్జున్, పి ఎ గౌరీ శంకర్, సలాది రమేష్, గెడ్డం శ్రీనివాస్ రావు, రవ్వా భూషణం, సంగాడి లోవరాజు పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వంలో మీారెందుకు రోడ్డు ఎక్కలేదు?

### గత ప్రభుత్వంలో నిర్లక్ష్యమే ఈరోడ్డుకి ఈపరిస్థితి మంత్రి సుభాష్ ని విమర్శించే అర్హత మీకు లేదు జనసేన యువత అధ్యక్షులు: కూనపరెడ్డి





కాజులూరు, సెప్టెంబర్ 19( శ్రీచక్ర)గత ప్రభుత్వం హయాంలో ప్రారంభించిన కుయ్యేరు- గొల్లపాలెం రోడ్డు ఈ దుస్థితి రావడానికి ప్రధానంగా వైసిపి ప్రభుత్వం ప్రజాప్రతినిధులే నని అలాంటి వైసిపి నాయకులు తమ ఉనికిని కాపాడు కోవడానికి వంటా వార్పు అని కార్యక్రమం చేపట్టి జేఏసీ చేసింది అని చెప్పుకోవడం సిగ్గుచేటు అని కాజులూరు మండల జనసేన యువత అధ్యక్షులు కూనపురెడ్డి శివకృష్ణ పేర్కొన్నారు.ఈమేరకు గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మీారు పదవుల్లో ఉండి కూడా రోడ్డుని ఎక్కడ కక్కడే తవ్వేసి గోతులు పెట్టి వదిలేస్తే మీారేం చేశారని ధ్వజమెత్తారు. ఆనాడు మీారు ఎందుకు నిల తీయలేదు అప్పుడు రోడ్డు వేయాలని మీాకు అధికారం ఉన్నప్పుడు అనిపించలేదా ?గత ప్రభుత్వం పని చేయలేదు కనుకే ప్రజలు మా కూటమి ప్రభుత్వానికి ఓట్లేసి భారీ మెజార్టీతో నెగ్గించడం జరిగింది. వాళ్ల నమ్మకాన్ని మేము వమ్ము చేయకుండా త్వరలోనే రోడ్డు పూర్తి చేసి నిలబెట్టుకుంటాము. ఇప్పటికే కాజులూరు మండలానికి సంబంధించిన లింకు గ్రామాలైనటువంటి కొన్ని గ్రామాలకి ఎప్పటినుంచో సంవత్సరాలు తరబడి గత పాలకులు పట్టించుకోని రోడ్లను కూడా ఈరోజు తారు రోడ్లుగా కూటమి ప్రభుత్వం వేయడం జరుగుతుందని మీాకు తెలియదా ? అవి మీా కంటికి కనిపించడం లేదా ? మంత్రి వాసంశెట్టి సుభాష్ నికూటమి ప్రభుత్వాన్ని విమర్శించే స్థాయి మీాకు లేదు ఏది ఏమైనా గత ప్రభుత్వంలో పాలకులు చేసిన తప్పిదాలే ఈ రోడ్డుకి ఈ పరిస్థితి ఏర్పడిందని దుయ్యబట్టారు. ఇప్పటికే స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర వాసంశెట్టి సుభాష్ ఈ రోడ్డు విషయంలో ఒక కమిట్మెంట్తో పనిచేస్తున్నారని అందులో భాగంగానే మంత్రి సుభాష్ ఆ రోజు అయితపూడిలో డేట్ తో సహా చెప్పడం జరిగిందని దాన్నే మీారు పదే పదే లేవనెత్తడం కరెక్టా? భారీ ప్రాజెక్టుతో కూడిన ఈ రోడ్డు పనులు మరొకరికి మార్చడానికి వీలుండదని మీాకు తెలుసా? పాత కాంట్రాక్టరే చేయాలన్న నిబంధనలో ఉన్న కారణంగానే ఈ పనులు ఏ విధంగా చేయించి పూర్తి చేయాలో అన్న ఆలోచన సంకల్పంతో మంత్రి సుభాష్ పట్టుదలాలతోనే ఉన్నారని శివకృష్ణ పేర్కొన్నారు.అది మీాలాంటి వ్యక్తులకు తెలియకపోవడం విడ్డూరమని సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోకపోగా మీా ఉనికిని కాపాడుకోవడానికి ఇలాంటి పనులు చేస్తున్నారని నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు . గత ప్రభుత్వంలో రోడ్డు పనులు ప్రారంభించి సుమారు మూడు సంవత్సరాలు కాలయాపన చేసి ఇలా రోడ్డు ఎక్కడం ఎంతవరకు కరెక్ట్ అని మీావిజ్ఞతకే వదిలేస్తున్నాని , ఆరోజే మీారు ఇలాంటి కార్యక్రమం చేసినట్లయితే ఎప్పుడో ఈ రోడ్డు పూర్తయ్యేది అలా చేయకుండా ఈరోజు ఇలా చేయడం ఎంతవరకు సబబు అని శివకృష్ణ ప్రశ్నించారు. గత వైసీపీలో మంత్రిగా పనిచేసిన చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ దొరుకునా ఇటువంటి సేవ అంటూ ప్రజల్లోకి వచ్చి ఈ ఐదు ,మరో ఐదు,ఇంకో ఐదు సంవత్సరాలు తామే ప్రజా సేవకులు అంటూ గొప్పలు చెప్పిన ఆయన ఈరోజు కాజులూరు మండంలో ఈ రహదారికి ఈ దుస్థితికి తీసుకొచ్చిన క్రెడిట్ ఆయనకే దక్కుతుందని చెప్పాలి. ఆరోజు కచ్చితంగా మంచి నిర్ణయంతోరోడ్డు పనులు చేయించి ఉంటే ఇలాంటి పరిస్థితి నేడు కాజులూరు ప్రజలకు వచ్చి ఉండేది కాదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.అలాగే ఆపదంటే ఎవరైనా వచ్చి సహాయం కోసం కోరితే ఆలోచించకుండా పార్టీలకు అతీతంగా ఆర్థిక సహాయంతో పాటు ప్రజాసేవ చేసుకుంటున్న మంత్రి వాసంశెట్టి సుభాష్ ఎదుగుదలని చూసి ఓర్వలేక ఏ విధంగానైనా తమ ఉనుకుని కాపాడుకోవాలని ప్రత్యర్థులు చేస్తున్న కుట్రలను ప్రజలైతే మాత్రం కచ్చితంగా గమనిస్తున్నారని ఆయన అన్నారు .ఇలా చెప్పుకుంటూ పోతే ఎంతైనా ఉంది కానీ మా కూటమి ప్రభుత్వం చెప్పింది చెప్పంది కూడా చేయటానికి ఈ రోజు సిద్ధంగా ఉందని కల్లబొల్లి మాటలు అయితే చెప్పి ప్రజలను మాత్రం ఎట్టి పరిస్థితుల్లోని మోసం చేయడం తెలియని మా జనసేన అధినేత , రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయసాధనలో ఒక కమిట్మెంట్తో మేము ముందుకు వెళ్తున్నామని మరొక్కసారి చెప్పడానికి మేము గర్వపడుతున్నామని శివకృష్ణ అన్నారు.ఈ కార్యక్రమంలో కాజులూరు ఎంపిటిసి సభ్యులు షేక్ బాబ్జి షాహెబ్,గరగ కొండలరావు,వాసిరెడ్డి శ్రీను,పంపన కోదండపాణి,గుంటముక్కల మహేంద్ర కుమార్,కోటిపల్లి లక్ష్మణ్వాసిరెడ్డి గంగరాజు,పడాల కామరాజు, తదితరులు పాల్గొన్నారు.

# నిరాశ్రయు కుటుంబానికి ఉచితంగా సొంత గూడు నిర్మాణం

### జనసేన యువ నేత నాగేంద్ర శ్రీకారం విస్తరిస్తున్న డిఎన్ఎఫ్ ఫౌండేషన్ సేవలు నాగేంద్ర తల్లిదండ్రులు చేతులు మీాదుగా శంకుస్థాపన









కాజులూరు, సెప్టెంబర్ 19 (శ్రీచక్ర)కాజులూరు మండలం ఆర్యవటం గ్రామంలో ఇటివల ఎస్సీ పేటలో దళిత కుటుంబానికి చెందిన ఇల్లు అగ్నికి ఆహూతై సర్వం కోల్పోయి కట్టుబట్టలతో రోడ్డన పడ్డారు.దీంతో ఆకుటంబంలో భార్యాభర్తలతో పాటు ముగ్గురు చిన్నపిల్లలు పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ఈ విషయం స్థానికులు ద్వా తెలుసుకున్న జనసేన యువనేత నాగేంద్ర చలించిపోయరు.దీంతో గ్రామానికి చెందిన సందాల వీర వెంకట సత్యనారాయణ (బాబీ) విజ్ఞప్తి మేరకు దేగల నాగేంద్ర ఫౌండేషన్ (డిఎన్ఎఫ్) ఛైర్మన్ దేగల నాగేంద్రకుమార్‌బాధిత కుటుంబానికి అండగా నిలిచి ఆకుంబానికి కొత్త ఇల్లు నిర్మించి ఇవ్వానున్నట్ల హామి ఇచ్చారు. ఈ క్రమంలో నాగేంద్ర తల్లిదండ్రులు, బంధనపూడి సర్పంచ్ దేగల తిరుమలవేణి సత్యనారాయణ దంపతుల చేతుల మీాదుగా తమ కుమారు నాగేంద్ర ఇచ్చిన హామీ మేరకు నూతనంగా నిర్మించనున్న గృహానికి శాస్త్రోక్తంగా భూమిపూజ నిర్వహించారు. ఈసందర్భంగా అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన భవాని దంపతులకు సర్పంచ్ దంపతులు కొత్త బట్టలు అందజేసి ఆ కుటుంబానికి భరోసా ఇచ్చి వారిని ఆశీర్వదించారు. ఈసందర్భంగా నెల రోజుల్లో ఇంటి నిర్మాణం పూర్తి చేసి అప్పగించనున్నట్లు డిఎన్ఎఫ్ ఫౌండేషన్ అధినేత నాగేంద్ర సూచనలు మేరకు అక్కడ కు విచ్చేసిన డిఎన్ఎఫ్ ప్రతినిధులు ఈసంధర్భంగా హామీ ఇచ్చారు.అనంతరం గ్రామానికి చెందిన పలువురు నాయకులు దేగల తిరుమలవేణి సత్యనారాయణ, దంపతులను చందాల వీరవెంకట సత్యనారాయణ (బాబీ), మాజీ ఎంపిటిసి రాగం పోలరాజు, దళిత నాయకుడు పీతల రాజేష్ బాబు, మాజీ ఉపసర్పంచ్వి.సత్యనారాయణమండల టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బొక్కా రాజు, గ్రామ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ వై.నాగేశ్వరరావు, పెండ్రా బాలాజీ, చందాల నాగేంద్ర, దళిత నాయకులు శేషరావు, ఎమ్.సత్యవతి తదితరులు ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.దీంతో జనసేన యువనేత నాగేంద్ర సహృదయంతో ప్రజలకు చేస్తున్న సేవాకార్యక్రమాలకు ఫిదా అవుతున్నారు. ముఖ్యంగా నాగేంద్ర ఇటీవల ఆసుపత్రిలో ప్రమాదంలో రక్తం లేక ఎదురుచూస్తున్న పలువురికి తన పరుకుబడితో చాలామందికి సకాలంలో రక్తం సరఫరా చేయటంతో మరింతగా నాగేంద్ర సేవలు తమకు ఎంతైనా అవసరం అని ప్రజలు కోరుతున్నారు.ఇది ఇలా ఉండగా ఇటివల నాగేంద్ర డిఎన్ఎఫ్ ద్వారా సేవా దృక్పథంతో తలపెట్టిన కార్యక్రమాలు తక్కువ సమయంలోనే విస్తరించి ఆపద వస్తే నేనున్నానంటూ ముందుకు సాగుతున్న నాగేంద్ర సేవా గుణానికి మండల ప్రజలు ఫిదా అయిపోయి జేజేలు కొడుతున్నారు

# మోడరన్ ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో కిరణ్ ఆసుపత్రి కంటి వైద్య శిబిరం.



రామచంద్రపురం, సెప్టెంబర్ 19 (శ్రీచక్ర)రామచంద్రపురం పట్టణం మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో మోడరన్ ఎన్ఎస్ఎస్ యూనిట్ల సౌజన్యంతో కిరణ్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో శుక్రవారం కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 700 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. 52 మంది విద్యార్థులకు ఉచితంగా కళ్ళజోళ్ళు అందజేశారు. 25 మంది విద్యార్థులను మెరుగైన వైద్యం కోసం కిరణ్ కంటి ఆసుపత్రి మెయిన్ బ్రాంచ్ కు రిఫర్ చేశారు. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు మాట్లాడుతూ.... సర్వేంద్రియానం నయనం ప్రధానం అనేది అక్షర సత్యమని పేర్కొన్నారు. కంటి సంబంధిత ఇబ్బందులను నిర్లక్ష్యం చేయవద్దని విద్యార్థులకు హితవు పలికారు. సామాజిక సేవ చేయటంలో కిరణ్ కంటి ఆసుపత్రి యాజమాన్యం పలువురికి ఆదర్శమన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్స్ జి మాణిక్యం,ఎ. శ్రీనివాస్. ఎన్. సుధాకర్, బి.మల్లికార్జునరావు , మోడరన్ విద్యాసంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

## మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలి...,
## కోట తహసీల్దార్ కే.జే జే రావు...,





కోట సెప్టెంబర్ 19 (శ్రీ చక్ర):కోట మండలంలోని తీర ప్రాంత గ్రామాలైన గోవిందపల్లి పాలెం నందు మత్స్యకారులకు కమ్యూనిటీ అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం మెరైన్ పోలీసు వారి ద్వారా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెరైన్ సీఐ వెంకటేశ్వర్ రెడ్డి,కోట తహశీల్దార్ కటారి.జయ జయ రావు,ఎంపీడీవో దిలీప్ కుమార్ నాయక్,మత్స్యశాఖా ధికారి రెడ్డి నాయక్,స్థానిక ఎస్సై పవన్ కుమార్,మెరైన్ ఎస్ఐ శివ సౌమ్య,ఫారెస్ట్ డిపార్ట్మెంట్ సిబ్బంది హాజరయ్యారు.అనంతరం తహశీల్దార్ కే.జే జే రావు మాట్లాడుతూ ఫిషరీస్ కమ్యూనిటీ వారికి ఫిషింగ్ సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో అనే విషయాలపై క్షుణ్ణగా వివరించారు. అంతేకాకుండా ఏమేమి అవసరాలు గ్రామానికి ఉన్నాయో అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశగా పైస్థాయి అధికారులకు నివేదికను పంపబడుతుం దని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోట ఎంపిడిఓ దిలీప్ కుమార్,గ్రామస్థులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యమే లక్ష్యంగా మోడీ
## స్త్రీ స్వాలంబన దిశగా బాబు, పవన్



కాజులూరు, సెప్టెంబర్ 19( శ్రీచక్ర)మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం శక్తివంతంగా ఉంటుందని, బలమైన కుటుంబం బలమైన దేశానికి పునాది అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా, కరప మండలం గురజనాపల్లిలో మహిళల కోసం ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని స్థానిక నాయకులు పబ్బినీడి వెంకటకృష్ణ, మామిడాల వెంకటేష్, శర్మ, మాజీ సర్పంచ్ పంపన కన్నారావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా చప్పిడి వెంకటేశ్వరరావు, పెంకే శ్రీనివాస్ బాబా మాట్లాడుతూ, పేదల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న ప్రధాని మోడీ, మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. అలాగే మన ప్రియతమ ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళల స్వావలంబన ఉపాధి ఉచిత బస్ సర్వీసు అనేక విధములుగా కృషి చేస్తున్నారు సెప్టెంబర్ 17 నుంచి గాంధీ జయంతి అయిన అక్టోబర్ 2 వరకు ఈ ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలు కొనసాగుతాయని ఐసీడీఎస్ సీడీపీఓ వై. లక్ష్మి వివరించారు. మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. రక్తదానం ప్రాముఖ్యతను వివరిస్తూ, రక్తనిధి ఏర్పాటు ద్వారా అత్యవసర సమయాల్లో రక్తం అవసరమైన రోగులకు ఎంతో మేలు జరుగుతుందని నాయకులు అన్నారు. ఇది పేద ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని చెప్పారు. ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఆరోగ్య శిబిరంలో కరప పీహెచ్సీ వైద్యులు డాక్టర్ వి. ఏంజలీన్, డాక్టర్ సయ్యద్ ఖతీజా సత్తారి అఫ్రోజ్ మహిళలకు బీపీ, షుగర్, క్యాన్సర్ వంటి వ్యాధులకు సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే తీసుకోవాల్సిన పోషకాహారం, ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బండారు మురళి, దేవు వెంకటేశ్వరరావు, ముద్రగడ్డ రమేష్, చీపురుపల్లి జయేంద్రబాబు, కోన వెంకటలక్ష్మి, గ్రామసర్పంచ్ అనసూరి శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యురాలు వై. వీరవేణి, గ్రామకార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అపార్ట్మెంట్ వాసులకు తెల్లవార్లు నిద్ర లేకుండా చేసిన అగంతకుడు

విజయవాడ,విజయవాడ రూరల్ జక్కంపూడి గ్రామ సమీపంలోని కేవిన్ అపార్ట్ మెంట్ లో ఒక ఆగంతకుడు అర్ధరాత్రి చొరబడ్డాడు. చెడ్డి వేసుకొని అనుమానాస్పదంగా దొంగతనానికి రావటం తో అపార్ట్మెంట్ వాసులు బెంబేలు ఎత్తారు. అగంతకుడిని పట్టుకొని టూ టౌన్ పోలీసులకు అప్పగించారు. శుక్రవారం తెల్లవారి స్టేషన్ కు వెళ్ళి చూస్తే సదరు వ్యక్తి మాయం అయ్యాడు. దాంతో అపార్ట్మెంట్ వాసులు కంగుతున్నారు. ,అర్ధరాత్రి పోలీసులకు అగంతుకుడిని అప్పగించే సమయంలో ఆగంతకుడు వారిని బెదిరించాడు.దీంతో మళ్లీ తమ అపార్ట్మెంట్ వద్దకు వచ్చి దాడి చేస్తాడేమో అని భావించి అపార్ట్మెంట్ వాసులు కంగారుపడ్డారు. తిరిగి స్టేషన్ నుండి జక్కంపూడి వస్తున్న క్రమంలో అర్ధరాత్రి అపార్ట్మెంట్లో చోరీకి వచ్చిన అగంతకుడు తారసపడ్డాడు. వెంటనే అతనిని బంధించి టూ టౌన్ పోలీస్ స్టేషన్ను పోలీసులు పట్టించుకోకపోవడంతో సిపి ఆఫీస్ వద్దకు అపార్ట్మెంట్ వాసులు తీసుకుపోయారు. .

# చిక్కడు..దొరకడు.. శ్రీనివాసుడు

తిరుపతి, సెప్టెంబర్ 19, ఉమ్మడి చిత్తూరు జిల్లాలో జనసేన పోటీ చేసి గెలిచిన ఏకైక అసెంబ్లీ సీటు తిరుపతి. ఆరణి శ్రీనివాసులు ఇక్కడి నుంచి ఎమ్మెల్యే అయ్యారు. ఉమ్మడి జిల్లాలో పోటీ చేసింది ఒకే సీటు అయినా?ఎన్నికల టైంలో? ఆ గెలుపు సౌండ్ మాత్రం రాయలసీమ మొత్తంలో ప్రతిధ్వనించింది. చివరి నిమిషంలో సీటు దక్కినా? 60వేలకు పైగా భారీ మెజారిటీతో ఆరణి విజయం సొంతం చేసుకోవడం గురించి అప్పట్లో బాగా మాట్లాడుకున్నారు. ఎన్నికలకు ముందు వరకు వైసీపీ ఎమ్మెల్యే గా ఉన్న శ్రీనివాస్‌కు సీటు ఇవ్వడాన్ని తిరుపతి టిడిపి, జనసేన నేతలు తీవ్రంగా వ్యతిరేకించినా.. పవన్ కళ్యాణ్ మాత్రం ఆయనవైపే మొగ్గారు. సరే? పెద్దోళ్ళు నిర్ణయం తీసుకున్నారు, ఇక చేసేదేముందనుకుంటూ? అంతా కలిసి పని చేయడంతో భారీ మెజార్టీ సాధ్యమైందన్నది స్థానికంగా ఉన్న అభిప్రాయం. ఇక గెలిచాక? చాలామంది ఎమ్మెల్యేల్లాగే? ఆరణి కుటుంబ సభ్యులు కూడా సీన్‌లోకి ఎంటరైపోయారు. ఆగడాలు శృతిమించుతున్నాయన్న ఫిర్యాదులు వెల్లువెత్తడంతో?. డైరెక్ట్‌గా పవన్‌కళ్యాణ్ జోక్యం చేసుకుని ఎమ్మెల్యేకి క్లాస్ పీకినట్టు చెప్పుకున్నారు. అది నిజమేనా అన్నట్టు కొన్నాళ్ళుగా?. ఆరోపణల పరంపర తగ్గిపోయింది. ఆరణి కూడా తిరుపతి నగర అభివృద్ధి మీదే దృష్టి పెట్టారన్న మాటలు వినిపిస్తున్నాయి. అంతవరకు బాగానే ఉందని అనుకుంటున్నా?. ఈ మధ్యకాలంలో మాత్రం ఆయన వ్యవహారం గురించి కూటమి నేతల్లో కొత్త చర్చ జరుగుతోందట. ఎమ్మెల్యే కేవలం శంకుస్థాపనలు, సమస్యల పరిష్కారం అంటూ తిరుగుతున్నారు తప్ప? రాజకీయంగా ఏ మాత్రం శ్రద్ధ తీసుకోవడం లేదని, అది వైసీపీకి అలుసుగా మారుతోందని మాట్లాడుకుంటున్నట్టు తెలిసిందఎమ్మెల్యేకి ఇప్పటికీ సొంత పార్టీలోని కొందరితో పాటు? టీడీపీ నాయకులతో కూడా గ్యాప్ ఉన్నట్టు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. అయినాసరే? ఆ గ్యాప్‌ని తగ్గించుకునేందుకు ఆరణి వైపు నుంచి చొరవలేదని కూటమి నాయకులు అసహనంగా ఉన్నారట. పైగా? నియోజకవర్గంలో మారుతున్న తాజా రాజకీయ పరిస్థితుల్లో ఆయన మౌనం ఎందుకంటూ కూటమి కార్యకర్తలు తలలు పట్టుకుంటున్నట్టు తెలుస్తోంది. ఓవైపు తిరుపతి వైసీపీ లీడర్స్ చెలరేగుతున్నా? ఇక్కడ ఆరణి శ్రీనివాస్ వైపు నుంచి మాత్రం నో రియాక్షన్ అంటూ స్థానిక నాయకులు కొందరు జనసేన అధిష్టానానికి ఫిర్యాదు చేసినట్టు సమాచారం. ముఖ్యంగా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌ను, టీడీపీని టార్గెట్ చేసుకుంటూ టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి చేస్తున్న విమర్శలకు ఆశించిన స్థాయిలో కాదు కదా? అసలు ఎదుర్కొనే కనీస ప్రయత్నం కూడా ఎమ్మెల్యే వైపు నుంచి జరగడం లేదని రగిలిపోతున్నారట జనసైనికులు. భూమన కరుణాకర్ రెడ్డి గోశాల సహా?. తిరుమల టార్గెట్‌గా పలు వివాదాలను తెరపై తెస్తూ? రోజుకో ప్రెస్ మీట్‌తో ముఖ్యమంత్రిని, ఉప ముఖ్యమంత్రిని, మొత్తం ప్రభుత్వాన్నే ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తుంటే? స్థానిక ఎమ్మెల్యేగా ఉంటూ? ఆరణి శ్రీనివాస్ ఎందుకు కౌంటర్ చేయలేకపోతున్నారని సోషల్ మీడియా వేదికగా ఓ రేంజ్ లో ఆడేసుకుంటున్నారట జనసేన కార్యకర్తలు. నగర అభివృద్ధి అంటూ ఎమ్మెల్యే తిరగడం వందకు వంద శాతం కరెక్టేగానీ?అదే సమయంలో ప్రత్యర్థులు ప్రభుత్వాన్ని డ్యామేజ్ చేస్తుంటే? చూస్తూ ఊరుకోవడం కూడా కరెక్ట్‌కాదు కదా అన్న మాటలు వినిపిస్తున్నాయి కూటమి నాయకుల నుంచి. తాజాగా భూమన ఓ విగ్రహ వివాదాన్ని తెరపైకి తెచ్చి సనాతన ధర్మ యోధుడు పవన్ కళ్యాణ్ ఎక్కడ అంటూ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు? అదే స్థాయిలో ప్రభుత్వాన్ని, సీఎం చంద్రబాబును టార్గెట్ చేశారాయన. అది రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్..ప్రతిపక్షం తప్పుడు ప్రచారం చేస్తోందనిఖండించాల్సిన ఎమ్మెల్యే.. ఆ బాధ్యత ఎందుకు తీసుకోలేదని ప్రశ్నిస్తున్నారట జనసైనికులు. స్థానిక టిడిపి నేతలు కొందరు భూమన తీరును ఖండించారు తప్ప ఎమ్మెల్యే మాత్రం? నాకేం తెలియదు అన్నట్టు ఉండటంపై జనసేన పెద్దలు కూడా అసహనంగా ఉన్నట్టు తెలుస్తోంది. రాయలసీమలో గెలిచిన ఏకైక బలిజ సామాజి వర్గానికి చెందిన ఎమ్మెల్యే ఆరణి. సటైర్స్ వేస్తున్నారు కూటమి నాయకులు. తాను తిరుమలకు కూడా ఎమ్మెల్యేని అన్న సంగతిని ఆయన మర్చిపోయారా? లేక వైసీపీలో ఉన్నప్పటి పాత పరిచయాలు గుర్తుకువచ్చి ఇప్పుడు నోరు పెగలడం లేదా అంటూ ఘాటుగా రియాక్ట్ అవుతున్నారు తిరుపతి జనసైనికులు. ఇదే సమయంలో మరో వాదనా వినిపిస్తోంది. మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి పనీపాటా లేకుండా రోజుకొక ప్రెస్ మీట్ పెట్టి తిరుమల కొండ లక్ష్యంగా ఏదో ఒక అసత్య ప్రచారం చేస్తుంటారని, ఆయన చేసే టైంపాస్ పాలిటిక్స్‌కు ప్రతిరోజు నేను రియాక్ట్ అవ్వాల్సిన అవసరం లేదన్న అభిప్రాయంతో ఆరణి ఉన్నారంటూ వెనకేసుకొస్తున్నారు ఆయన సన్నిహితులు. కానీ? ప్రతిదానికీ రియాక్ట్ అవకున్నా? తీవ్ర స్థాయి ఆరోపణలు వచ్చి, పార్టీకి, ప్రభుత్వానికి పెద్ద డ్యామేజ్ జరుగుతున్నప్పుడు, మత పరంగా సున్నితమైన వ్యవహారాల్లో కూడా జోక్యం చేసుకోకుంటే? ఇక ఎమ్మెల్యే ఉండి కూడా ఏం లాభం అన్నది తిరుపతి కూటమి నేతల క్వశ్చన్.

## జగన్ డ్యామేజీ...టీడీపీకి మైలేజీ

విజయవాడ, సెప్టెంబర్ 19, వైసీపీ అధినేత జగన్ మౌనంగా ఉండటం మంచిదేమో.. ఎందుకంటే ఏ సమస్యపై స్పందించినా వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దానిపై స్పందిస్తున్నారు. సాధారణంగా అధికారంలో ఉన్న పార్టీ విపక్ష పార్టీలు చేసే విమర్శలు పెద్దగా కేర్ చేయదు. గతంలో చంద్రబాబు, జగన్ లు ముఖ్యమంత్రులుగా ఉన్న సమయంలోనూ అదే చేసేవారు. విపక్ష విమర్శలను లెక్కపెట్టేవారు కాదు. అది విపక్షానికి ప్లస్ గా మారేది. అధికారంలో ఉన్న పార్టీకి మైనస్ అయ్యేది. కానీ ప్రస్తుతం చంద్రబాబు నాయుడు విపక్ష వైసీపీ లేవనెత్తిన సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు తగిన నిర్ణయం తీసుకోవడమే కాకుండా వెనువెంటనే ఆదేశాలు జారీ చేస్తుండటంతో



వైసీపీకి రావాల్సిన మైలేజీ రాకుండా పోతుంది. ఉదాహరణకు పొగాకు రైతులకు గిట్టుబాటు ధర లేదంటూ జగన్ విమర్శించి గుంటూరు మిర్చి యార్డుకు వెళ్లారు. వెంటనే కేంద్రమంత్రిని పిలిపించి పొగాకు బోర్డు తో మాట్లాడి ధరను కొంత పెంచేలా చేశారు. ఇక చిత్తూరు మామిడి విషయంలోనూ అదే జరిగింది. అలాగే పొగాకుకు తగిన గిట్టుబాటు ధరలేదని పొదిలికి జగన్ వెళితే పొగాకుకు కూడా అప్పటి వరకూ వస్తున్న దానికంటే కొంత మొత్తాన్ని పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. మామిడిపండ్ల రైతులను పరామర్శించడానికి బంగారుపాళ్యం జగన్ వెళ్లడానికి ముందే ధరలు పెంచేశారు చంద్రబాబు. ఇలా అన్ని రకాలుగా రైతుల విషయంలో జగన్ అక్కడకు వెళ్లి పరామర్శ కు దిగక ముందే చంద్రబాబు చర్యలు తీసుకుంటుండటంతో భారీగా రావాల్సిన మైలేజీ రాకుండా పోతుంది. వెనువెంటనే యూరియా తగ్గించి వాడితే బస్తాకు తమ ప్రభుత్వం ఎనిమిది వందల రూపాయలు ఇస్తామని ప్రకటించి చంద్రబాబు నాయుడు వైసీపీని డిఫెన్స్ లో నెట్టేశారు. ఇక దీంతో వైసీపీ ప్రభుత్వ మెడికల్ కళాశాలవైపునకు మళ్లింది. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రయివేటు పరం చేయవద్దని ఆందోళనలకు దిగాలని వైసీపీ నిర్ణయించింది. అయితే సామాన్య ప్రజలకు ఈ అంశంతో నేరుగా కనెక్షన్ లేకపోవడంతో తాము పీపీపీ పద్ధతిలోనే వెళుతున్నామని చంద్రబాబు ప్రకటించారు. ఇలా వైసీపీ అధినేత జగన్ ఏ అంశాన్ని భుజానకెత్తుకున్నా ఆలోపే రివర్స్ లో చంద్రబాబు తనకు అనుకూలంగా మలచుకునే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో వైసీపీకి రావాల్సిన మైలేజీ రావడం లేదన్న చర్చ వైసీపీలో ఎక్కువగా జరుగుతుంది.

## అటెండన్స్ పై స్పీకర్ సీరియస్

విజయవాడ, సెప్టెంబర్ 19, ఎమ్మెల్యేల అటెండెన్స్ మీద సాక్షాత్తు అసెంబ్లీ స్పీకరే ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీకి రావడానికి మీకొచ్చిన ఇబ్బంది ఏంటని డైరెక్ట్‌గానే ప్రశ్నిస్తున్నారు స్పీకర్. జనం మిమ్మల్ని ఎన్నుకుంది, మీకు జీతాలిస్తోంది కూడా సభకు వచ్చి సమస్యల మీద మాట్లాడమనేకదా అన్నది ఆయన క్వశ్చన్. అంతే కాకుండా అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలకు జీతాలు ఎందుకని అంటున్నారాయన?.తిరుపతిలో జరిగిన పార్లమెంట్ మహిళా సాధికారత సమావేశంలోను, ఎన్టీఆర్ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమలోనూ అవే వ్యాఖ్యల్ని రిపీట్ చేశారాయన. ఇప్పటికే వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రావడం మనేశారు. జగన్‌కు ప్రధాన ప్రతిపక్ష నాయకుడి హోదా ఇస్తేనే.. గేటుదాటి లోపలికి వస్తామన్నది వైసీపీ వెర్షన్. దీంతో స్పీకర్ ఎవర్ని ఉద్దేశించి పదేపదే ఈ వ్యాఖ్యలు చేస్తున్నారన్న గుసగుసలు స్టార్ట్ అయ్యాయి. ఆయన కేవలం వైసీపీ ఎమ్మెల్యేలను దృష్టిలో పెట్టుకునే అలా మాట్లాడుతున్నారా? లేక సొంత కూటమిలోని శాసనసభ్యులను కూడా కలిపి చురకలంటిస్తున్నారా అన్న చర్చలు నడుస్తున్నాయి ఏపీ పొలిటికల్ సర్కిల్స్‌లో. కేవలం వైసీపీ విషయంలోనే అయితే? దాని గురించి ఇప్పటికే రకరకలా విమర్శలు వచ్చాయి, వస్తున్నాయి. కనీసం ఒక్కసారి కూడా అటెండ్ అవకుంటే అసెంబ్లీ రూల్స్ ప్రకారం నిర్ణయాలు ఉంటాయి, అది వేరే సంగతి. కానీ స్పీకర్ రిపీటెడ్‌గా అదే అంశాన్ని నొక్కి చెబుతుండటంతో? ఇది కూటమి ఎమ్మెల్యేలకు కూడా ఒక హెచ్చరికా అన్న అనుమానాలు కలుగుతున్నాయట పొలిటికల్ సర్కిల్స్‌లో. వైసీపీ ఎలాగూ అధికారికంగా ప్రకటించి మరీ? దూరంగా ఉంది. గత అసెంబ్లీ సమావేశాల్లో అధికార పక్షం శాసనసభ్యుల హాజరు కూడా? చాలా తక్కువగా ఉందట. రెండు రోజుల పాటు సగం మంది ఎమ్మెల్యేలు కూడా సభలో లేని పరిస్థితి. దీన్ని గమనించే? ఈసారన్నా ఒళ్ళు దగ్గర పెట్టుకుని సభకు హాజరవమంటూ స్పీకర్ పరోక్షంగా కూటమి నేతలకు కూడా వార్నింగ్ ఇచ్చినట్టు కనిపిస్తోందని అంటున్నారు. సభకు రాని వాళ్ళకు జీతాలెందుకని వైసీపీతో పాటు కూటమి ఎమ్మెల్యేలను కూడా దృష్టిలో ఉంచుకునే అన్నారన్నదే విశ్లేషకుల అభిప్రాయం. కేవలం వైసీపీ విషయంలోనే అయితే? ఆయన అంత స్ట్రాంగ్‌గా చెప్పబోరని, మొత్తం సభను ఉద్దేశించే ఘాటు వ్యాఖ్యలు చేసి ఉంటారని అంచనా వేస్తున్నారు.

# ఎట్టకేలకు మౌనం వీడిన ధర్మాన



శ్రీకాకుళం, సెప్టెంబర్ 19, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ధర్మాన ప్రసాదరావు మౌనం వీడారు. కూటమి ప్రభుత్వం పై విమర్శలు గుప్పించారు. తద్వారా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో యాక్టివ్ అయినట్లు సంకేతాలు పంపించారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత ధర్మాన ప్రసాదరావు పెద్దగా కనిపించలేదు. పార్టీ కార్యక్రమాలకు సైతం హాజరు కావడం లేదు. దీంతో ఆయన వైయస్సార్ కాంగ్రెస్ లో ఉన్నారా? లేదా? అన్న అనుమానం కూడా కలిగింది. ఒకానొక దశలో ఆయన తన కుమారుడి రాజకీయ భవిష్యత్తు కోసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెబుతారని కూడా ప్రచారం నడిచింది. ముఖ్యంగా జనసేనలో చేరుతారని టాక్ నడిచింది. కానీ 15 నెలలు అవుతున్న ఆయన రాజకీయ నిర్ణయంలో ఎటువంటి సంచలనాలు నమోదు కాలేదు. అదే సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటూ వచ్చారు ధర్మాన ప్రసాదరావు. ఈ తరుణంలో ఆయన మౌనం వీడారు. కూటమి ప్రభుత్వం పై విమర్శలు చేశారు. దీంతో ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతారని స్పష్టమైంది. ఉమ్మడి ఏపీ లోనే సీనియర్ మోస్ట్ లీడర్ ధర్మాన ప్రసాదరావు. కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం సేవలందించారు. యువజన కాంగ్రెస్ ద్వారా ఎంట్రీ ఇచ్చారు. తొలుత సర్పంచ్ గా, తరువాత ఎంపీపీగా, అటు తరువాత ఎమ్మెల్యేగా గెలిచి సుదీర్ఘకాలం మంత్రిగా కూడా వ్యవహరించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఆయన ప్రధాన అనుచరుడిగా వ్యవహరించారు. 2004 నుంచి 2014 వరకు సుదీర్ఘకాలం మంత్రిగా ఉండేవారు. తండ్రి అకాల మరణంతో కాంగ్రెస్ పార్టీని వీడారు జగన్ మోహన్ రెడ్డి. ఆ సమయంలో జగన్ వైఖరిని వ్యతిరేకించారు ధర్మాన ప్రసాదరావు. ఒకానొక సమయంలో జగన్మోహన్ రెడ్డి పై తీవ్ర వ్యాఖ్యలు కూడా చేశారు. కానీ 2014లో రాష్ట్ర విభజనతో కాంగ్రెస్ పార్టీ ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంది. దీంతో జగన్మోహన్ రెడ్డి గత్యంతరం లేని స్థితిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2014 ఎన్నికల కు ముందు వైసీపీలోచేరారు ధర్మాన ప్రసాదరావు. అప్పటికే ఆయన సోదరుడు కృష్ణదాస్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో యాక్టివ్ రోల్ ప్లే చేస్తూ వచ్చారు. అప్పటివరకు జగన్ వైఖరిని వ్యతిరేకించిన ధర్మాన ప్రసాదరావు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొన్నారు. ఆ ప్రభావం 2014 ఎన్నికల్లో పడింది. ధర్మాన సోదరులు ఇద్దరూ ఓడిపోయారు. అయితే ధర్మాన తన శక్తి యుక్తులను ఉపయోగించి 2019లో శ్రీకాకుళం జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేశారు. వైసీపీ అధికారంలోకి రావడంతో మంత్రి పదవి ఖాయమని అంచనా వేసుకున్నారు. జగన్మోహన్ రెడ్డి మాత్రం ధర్మాన ప్రసాదరావు సోదరుడు కృష్ణ దాస్ కు మంత్రి పదవి ఇచ్చారు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన ధర్మాన ప్రసాదరావు పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉండిపోయారు. విస్తరణలో చోటిచ్చేసరికి మళ్ళీ యాక్టివ్ అయ్యారు ధర్మాన ప్రసాదరావు. 2024 ఎన్నికల్లో తన రాజకీయ జీవితంలో ఎదురుకాని ఓటమి ధర్మాన ప్రసాదరావుకు ఎదురయ్యింది. టిడిపి అభ్యర్థిగా ఓ సామాన్య సర్పంచ్ బరిలో దిగగా.. 52 వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు ధర్మాన ప్రసాదరావు. దీంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగితే తనకు భవిష్యత్తు ఉండదని భావించారు. తన కుమారుడికి రాజకీయ భవిష్యత్తు ఉండాలంటే జనసేనలో చేరడం ఉత్తమం అని భావించారు. ఒకానొక దశలో ఆయన తెలుగుదేశం పార్టీలో చేరుతారని.. రాజ్యసభ పదవి ఆఫర్ వచ్చిందని ప్రచారం నడిచింది. అయితే కూటమి పార్టీల నుంచి సానుకూలత లేకపోవడంతో ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగేందుకు దాదాపు సిద్ధపడినట్లు ప్రచారం సాగుతోంది. తాజాగా కూటమి ప్రభుత్వంపై ధర్మాన విమర్శలు చూస్తుంటే ఆయన వైసీపీలో యాక్టివ్ అయినట్టు కనిపిస్తోంది. మరి చూడాలి ధర్మాన వ్యవహార శైలి ముందు ఎలా ఉండబోతుందో..

# స్పోర్ట్స్ న్యూస్

## అతనికి పాకిస్థాన్‌తో రెస్ట్ ఇచ్చినా పోయేదేం లేదు: గవాస్కర్

ఆసియా కప్ 2025 టోర్నీలో టీమిండియా మరో పోరుకు సిద్ధమైంది. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఏకపక్ష విజయాలను కైవసం చేసుకున్న టీమిండియా మరికొద్ది సేపట్లో ప్రారంభమయ్యే తమ చివరి లీగ్ మ్యాచ్‌లో ఒమన్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ కూడా టీమిండియాకు సన్నాహకంగా ఉపయోగపడనుంది.



తొలి రెండు మ్యాచ్‌ల్లో టీమిండియా బ్యాటర్లకు పెద్దగా అవకాశాలు రాలేదు. దాంతో ఈ మ్యాచ్‌లో టాస్ గెలిస్తే బ్యాటింగ్ తీసుకోవాలనే ఆలోచనలో టీమిండియా ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే టీమిండియా సూపర్-4కు అర్హత సాధించింది. కాబట్టి ఒమన్‌తో మ్యాచ్ ఓడినా.. గెలిచినా టీమిండియాకు జరిగే నష్టం ఏం లేదు. దాంతో ఈ మ్యాచ్‌కు బుమ్రా దూరంగా ఉంటాడని, అతని స్థానంలో అర్ష్‌దీప్ సింగ్‌కు అవకాశం ఇస్తారని వార్తలు వస్తున్నాయి. ఈ వ్యవహారంపై మాట్లాడిన భారత దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్.. బుమ్రాను ఒమన్‌తోనే కాకుండా పాకిస్థాన్‌తో ఆడించినా పోయే నష్టం ఏం లేదన్నాడు. అతన్ని సూపర్-4 మ్యాచ్‌లకు దూరంగా ఉంచి ఫైనల్లో ఫ్రెష్‌గా ఆడించాలని సూచించాడు. 'జస్‌ప్రీత్ బుమ్రాకు పాకిస్థాన్‌తో మ్యాచ్‌కు కూడా విశ్రాంతి ఇవ్వాలి. తద్వారా ఆదివారం జరిగే ఫైనల్ మ్యాచ్‌కు అతను ఫ్రెష్‌గా అందుబాటులోకి వస్తాడు. బుమ్రాకు విశ్రాంతినిచ్చి బెంచ్ ప్లేయర్‌ను తుది జట్టులోకి తీసుకోవాలి. ఒమన్ మ్యాచ్ నుంచే ఈ నిర్ణయాన్ని అమలు చేయాలి.'అని గవాస్కర్ టీమిండియా మేనేజ్‌మెంట్‌కు చూపించాడు. ఇప్పటికే లీగ్ దశలో ఒక మ్యాచ్ ఆడిన భారత్, పాకిస్థాన్ జట్లు సూపర్-4లో భాగంగా ఆదివారం మరోసారి తలపడనున్నాయి. సూపర్ -4లో పాకిస్థాన్‌తో పాటు బంగ్లాదేశ్, శ్రీలంకతో భారత్ తలపడనుంది. సూపర్-4లో భారత్, పాక్ మెరుగైన ప్రదర్శన చేసి ఫైనల్ చేరితే మూడోసారి కూడా ఇరు జట్లు తలపడనున్నాయి. ఈ టోర్నీలో బుమ్రా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. తొలి రెండు మ్యాచ్‌లు ఆడిన బుమ్రా 15.66 యావరేజ్, 6.71 ఎకానమీతో పాటు మూడు వికెట్లు పడగొట్టాడు. యూఏఈ ఒక వికెట్ తీసిన బుమ్రా.. పాకిస్థాన్‌పై 2 వికెట్లు పడగొట్టాడు. 2016లో అంతర్జాతీయ టీ20ల్లోకి అరంగేట్రం చేసిన బుమ్రా.. 17.67 సగటు, 6.29 ఎకానమీతో 92 వికెట్లు పడగొట్టాడు. ఆసియా కప్ 2025 ముగిసిన వెంటనే అక్టోబర్ 2 నుంచి సొంతగడ్డపై వెస్టిండీస్‌తో టీమిండియా రెండు టెస్ట్‌ల సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌కు బుమ్రా ఫిట్‌గా ఉండటం కీలకం. ఈ క్రమంలోనే ఏకపక్షంగా సాగుతున్న ఆసియా కప్ నుంచి బుమ్రాకు విశ్రాంతి ఇవ్వాలని క్రికెట్ విశ్లేషకులతో పాటు మాజీ క్రికెటర్లు సూచిస్తున్నారు. వచ్చే వారం వెస్టిండీస్‌తో రెండు టెస్ట్‌ల సిరీస్ ఆడే భారత జట్టును బీసీసీఐ ప్రకటించనుంది.

## సూపర్-4లో జట్లు ఫైనల్.. పూర్తి షెడ్యూల్ ఇదే..



ఆసియా కప్ 2025లో సూపర్-4 దశకు అర్హత సాధించిన 4 జట్లు ఖరారయ్యాయి. గ్రూప్-ఏ నుంచి భారత్, పాకిస్థాన్ జట్లు ఇప్పటికే సూపర్-4కు అర్హత సాధించగా.. గ్రూప్-బీ నుంచి శ్రీలంక, బంగ్లాదేశ్ జట్లు క్వాలిఫై అయ్యాయి. గురువారం శ్రీలంక, అఫ్గానిస్తాన్ జట్ల మధ్య అబుదాబిలో అద్భుతంగా రాణించిన శ్రీలంక 6 వికెట్ల తేడాతో అద్భుత విజయాన్ని సాధించింది. ఈ మ్యాచ్ లో విజయం సాధించిన శ్రీలంక నేరుగా సూపర్-4లోకి దూసుకెళ్లింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ కు దిగిన అఫ్గానిస్తాన్ ఆరంభంలో తడబడింది. 71 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. అయితే చివర్లో రషీద్ ఖాన్, మహ్మద్ నబీల బ్యాటింగ్ తో జట్టు 20 ఓవర్లలో 169 పరుగులు సాధించింది. అనంతరం 170 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక బ్యాటర్లు అద్భుతం రాణించారు. ముఖ్యంగా కుశాల్ మెండిస్ 52 బంతుల్లో 10 ఫోర్లతో 74 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. కుశాల్ పెరీరా(28), కమిందు మెండిస్(34) తమ వంతు సహకారాన్ని అందించారు. ఈ గెలుపుతో శ్రీలంక జట్టు సూపర్-4లోకి అడుగుపెట్టగా.. అఫ్గానిస్తాన్ ఆసియా కప్ నుంచి నిష్క్రమించింది. ఇదే గ్రూప్ నుంచి బంగ్లాదేశ్ రెండో జట్టుగా సూపర్-4కు అర్హత సాధించింది. అఫ్గానిస్తాన్ జట్టుకు ఈ మ్యాచ్ తప్పక గెలవాల్సిన మ్యాచ్. శ్రీలంకను ఓడించి ఉంటే అఫ్గానిస్తాన్ సూపర్-4కు అర్హత సాధించి ఉండేది.

సెప్టెంబర్ 21: భారత్ లబ పాకిస్తాన్, దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం, రాత్రి 8 గంటలకు
సెప్టెంబర్ 23: పాకిస్తాన్ లబ శ్రీలంక, అబుదాబి, షేక్ జాయెద్ స్టేడియం, రాత్రి 8 గంటలకు
సెప్టెంబర్ 24: భారత్ లబ బంగ్లాదేశ్, దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం, రాత్రి 8 గంటలకు
సెప్టెంబర్ 25: పాకిస్తాన్ లబ బంగ్లాదేశ్, దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం, రాత్రి 8 గంటలకు
సెప్టెంబర్ 27: భారత్ లబ శ్రీలంక, దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం, రాత్రి 8 గంటలకు
సెప్టెంబర్ 28: ఆసియా కప్ 2025 ఫైనల్, దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం

హ్యాండ్‌షేక్ వివాదంలో పీసీబీ బెదిరింపులు: ఐసీసీ సీరియస్ వార్నింగ్!హ్యాండ్‌షేక్ వివాదంలో పీసీబీ బెదిరింపులు: ఐసీసీ సీరియస్ వార్నింగ్!ఆసియా కప్ టోర్నమెంట్‌లో ఇప్పటివరకు టీమిండియా అత్యంత బలమైన జట్టుగా నిలిచింది. టీమిండియా తన మొదటి మ్యాచ్‌లో యూఏఈని.. రెండో మ్యాచ్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను 7 వికెట్ల తేడాతో ఓడించింది. ఈ మ్యాచ్ తర్వాత టీమిండియా ప్లేయర్లు పాకిస్థాన్ ఆటగాళ్లకు షేక్ హ్యాండ్ ఇవ్వకపోవడంతో వివాదం చోటుచేసుకుంది. దీనిపై పీసీబీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇప్పుడు సెప్టెంబర్ 21న దుబాయ్ స్టేడియంలో ఈ రెండు జట్లు మరోసారి తలపడనున్నాయి. ఈ మ్యాచ్ లో కూడా భారత్ మరోసారి చరిత్ర పునరావృతం చేయడానికి ప్రయత్నిస్తుంది. భారత్ సూపర్-4లో తమ మొదటి మ్యాచ్‌ను తన చిరకాల ప్రత్యర్థితోనే ఆడనుంది.

## మ్యాచ్ డ్రా.. శతక్కొట్టిన పడిక్కల్, ధ్రువ్ జురెల్!

సొంతగడ్డపై ఆస్ట్రేలియా-ఏతో జరిగిన తొలి అనధికారిక టెస్ట్‌ను భారత్-ఏ డ్రా చేసుకుంది. లక్నో వేదికగా శుక్రవారం ముగిసిన ఈ మ్యాచ్‌లో శ్రేయస్ అయ్యర్ సారథ్యంలోని భారత-ఏ జట్టు అద్భుత ప్రదర్శన కనబర్చింది. నాలుగు రోజుల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో ఇరు జట్ల బ్యాటర్లు మెరుగైన ప్రదర్శన చేశారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆసీస్-ఏ 98 ఓవర్లలో 532/6 స్కోర్ వద్ద డిక్లేర్ ఇచ్చింది. సామ్ కొన్‌స్టాస్(109), జోష్ ఫిలిప్పే(123 నాటౌట్) శతకాలతో రాణించగా.. కాంప్‌బెల్ కెల్లవే(88), లియామ్ స్కాట్(81), కూపర్ కొన్నొల్లీ(70) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో హర్ష్‌దూబే మూడు వికెట్లు తీయగా.. గుర్నూర్ బ్రార్ రెండు వికెట్లు పడగొట్టాడు. ఖలీల్ అహ్మద్‌కు ఒక వికెట్ దక్కింది. అనంతరం భారత్-ఏ తొలి 141.1 ఓవర్లలో 531/7 స్కోర్ వద్ద డిక్లేర్డ్ ఇచ్చింది. దేవదత్ పడిక్కల్(150), ధ్రువ్ జురెల్(140) హాఫ్ సెంచరీలతో రాణించగా.. నారయణ జగదీశన్(73), సాయి సుదర్శన్(73) హాఫ్ సెంచరీలతో సత్తా చాటారు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్(8) తీవ్రంగా నిరాశపర్చాడు. ఆసీస్ బౌలర్లలో కోరే మూడు వికెట్లు తీయగా.. ఓ నీల్, గ్జేవియర్, లియామ్ స్కాట్, కూపర్ కొన్నొల్లీ తలో వికెట్ తీసారు. అనంతరం ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో 16 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 56 పరుగులు చేసింది. ఫలితం తేలే అవకాశం లేకపోవడంతో ఇరు జట్ల అంపైర్లు డ్రాకు అంగీకరించారు. సెప్టెంబర్ 23 నుంచి లక్నో వేదికగానే ఇరు జట్ల మధ్య రెండో అనధికారిక టెస్ట్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌లో టీమిండియా వెటరన్ బ్యాటర్ కేఎల్ రాహుల్‌తో పాటు మహమ్మద్ సిరాజ్ బరిలోకి దిగనున్నారు. వెస్టిండీస్‌తో రెండు టెస్ట్‌ల సిరీస్‌కు ఈ మ్యాచ్‌తో రిథమ్ అందుకోనున్నారు. ఈ రెండు అనధికారిక టెస్ట్ సిరీస్‌ల్లో మెరుగైన ప్రదర్శన చేసే ఆటగాళ్లకు వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్‌లో చోటు దక్కనుంది.

## శ్రీలంక క్రికెటర్ ఇంట్లో విషాదం..

### అఫ్ఘన్‌తో మ్యాచ్ ఆడుతున్న సమయంలో తండ్రి మృతి





దుబాయ్: శ్రీలంక క్రికెటర్ దునిత్ వెల్లలగే ఇంట్లో విషాదం నెలకొన్నది. ఆ క్రికెటర్ తండ్రి సురంగ వెల్లలగే కన్నుమూశారు. ఆసియాకప్‌లో ఆఫ్ఘనిస్తాన్‌తో దునిత్ మ్యాచ్ ఆడుతున్న సమయంలో లంక క్రికెటర్ తండ్రి మరణవార్త తెలిసింది. కానీ ఆ విషాద విషయాన్ని వెంటనే క్రికెటర్‌కు చెప్పలేదు. మ్యాచ్ ముగిసిన తర్వాత తండ్రి మరణించిన విషయాన్ని క్రికెటర్ దునిత్‌కు చెప్పారు. ఆఫ్ఘన్‌తో మ్యాచ్ గెలిచిన తర్వాత కోచ్ సనత్ జయసూర్య.. మైదానంలోకి వెళ్లి దునిత్‌కు ఇంట్లో జరిగిన విషాదం గురించి వెల్లడించాడు. దుబాయ్‌లోని షేక్ జయిదా స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో లంక ఆరు వికెట్ల తేడాతో నెగ్గింది. తండ్రి మరణవార్తకు చెందిన విషయాన్ని దునిత్‌కు జయసూర్య చెబుతున్న వీడియో వైరల్ అవుతున్నది. దునిత్ వెల్లలగే తండ్రి సురంగ కూడా క్రికెటరే. కానీ ఆయన జాతీయ జట్టుకు ఆడలేదు. కొలంబోలో కాలేజీ తరపున సురంగ ఆడాడు. అతను ప్రిన్స్ ఆఫ్ వేల్స్ కాలేజీకి కెప్టెన్‌గా చేశాడని కామెంటేటర్ ఆర్నాల్డ్ తెలిపారు. మ్యాచ్ బ్రేక్ సమయంలో దునిత్ తండ్రి మరణించినట్లు భావిస్తున్నారు. అయితే ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్తాన్ ఓ దశలో పెద్దగా స్కోర్ చేయలేదు. అయితే ఆ ఇన్నింగ్స్ లో దునిత్ వేసిన ఓ ఓవర్‌లో ఆఫ్ఘన్ బ్యాటర్ నబీ చెలరేగిపోయాడు. దునిత్ బౌలింగ్‌లో ఏకంగా అయిదు సిక్సర్లు బాదేశాడు. మ్యాచ్ ముగిసిన తర్వాత తండ్రి మరణవార్త గురించి దునిత్‌కు లంక కోచ్ చెప్పారు. అయితే దునిత్ బౌలింగ్‌లో అయిదు సిక్సర్లు కొట్టిన నబీకి స్థానిక రిపోర్టర్లు సమాచారం ఇచ్చారు. ఇన్నింగ్స్ బ్రేక్ సమయంలో దునిత్ తండ్రి చనిపోయినట్లు ఓ రిపోర్టర్ నబీకి చెప్పాడు. ఆ విషాదం పట్ల నబీ పశ్చాతాపాన్ని వ్యక్తం చేశాడు. దునిత్ కుటుంబ క్షేమాన్ని కోరుతూ ట్వీట్ చేశాడు నబీ.

## జురెల్ శతకం- దీటుగా బదులిస్తున్న భారత్



లక్నో: టీమ్‌ఇండియా యువ వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్ (132 బంతుల్లో 113 నాటౌట్, 10 ఫోర్లు, 4 సిక్స్‌లు) శతకానికి తోడు దేవ్‌దత్ పడిక్కల్ (86 నాటౌట్) రాణించడంతో ఆస్ట్రేలియా 'ఏ'తో లక్నోలో జరుగుతున్న అనధికారిక తొలి టెస్టులో భారత్ 'ఏ' జట్టు దీటుగా బదులిస్తున్నది. మూడో రోజు 116/1తో బ్యాటింగ్‌కు వచ్చిన భారత్.. ఆట ముగిసే సమయానికి 403/4 రన్స్ చేసింది. ఆరంభంలో జగదీశన్ (64),ˉ బౌలర్లను నిలువరించింది. కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ (8) నిరాశపరిచినా పడిక్కల్‌తో కలిసి జురెల్ జట్టును ఆదుకున్నాడు.

## హ్యాండ్‌షేక్ వివాదంలో పీసీబీ బెదిరింపులు: ఐసీసీ సీరియస్ వార్నింగ్!

ఆసియా కప్ 2025లో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ప్రవర్తన ఐసీసీకి తలనొప్పిగా మారింది. కరచాలనం వివాదంపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) వ్యవహరించిన తీరుపై ఐసీసీ ఆగ్రహం వ్యక్తం చేసింది. సెప్టెంబర్ 17న యూఏఈతో మ్యాచ్‌కు ముందు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు వ్యవహరించిన తీరుపై ఐసీసీ తీవ్రంగా స్పందించింది. పీసీబీ పలు టోర్నమెంట్ నిబంధనలను ఉల్లంఘించినట్లు పేర్కొంటూ ఐసీసీ సీరియస్ వార్నింగ్ ఇచ్చింది. ఐసీసీ సీఈఓ సజోగ్ గుప్తా పీసీబీకి ఒక ఈమెయిల్ పంపారు. ఇందులో మ్యాచ్ రోజు పీసీబీ ప్రవర్తించిన తీరును ఎత్తి చూపారు. ముఖ్యంగా, 'ప్లేయర్స్ అండ్ మ్యాచ్ ఆఫీషియల్స్ ఏరియా నిబంధనలను పీసీబీ పదేపదే ఉల్లంఘించిందని తెలిపారు. మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్, పాక్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా, పాక్ కోచ్ మైక్ హెస్సన్ మధ్య జరిగిన సమావేశాన్ని పీసీబీ రికార్డు చేయడానికి ప్రయత్నించింది. ఐసీసీ మీడియా మేనేజర్లకు ఈ సమావేశాల్లో పాల్గొనడానికి అనుమతి లేదని స్పష్టంగా చెప్పినప్పటికీ.. పీసీబీ తన మీడియా మేనేజర్ ను తీసుకొచ్చిందని ఐసీసీ పేర్కొంది. తన మీడియా మేనేజర్ ను సమావేశంలోకి అనుమతించకపోతే మ్యాచ్ నుంచి తప్పుకుంటామని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు బెదిరించినట్లు ఐసీసీ వర్గాలు వెల్లడించాయి. దీనిని తీవ్రంగా పరిగణించిన ఐసీసీ చివరికి మ్యాచ్‌ను కాపాడటానికి పీసీబీ డిమాండ్‌ను అంగీకరించింది. అయితే, ఇది ఖటూం నియమాలకు విరుద్ధమని ఐసీసీ తన ఈమెయిల్‌లో స్పష్టం చేసింది. ఐసీసీ పంపిన ఈమెయిల్‌లో మరో ముఖ్య అంశాన్ని కూడా ఐసీసీ ప్రస్తావించింది. పీసీబీ మీడియాకు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో, పైక్రాఫ్ట్ క్షమాపణలు చెప్పినట్లు పేర్కొనడంపై ఐసీసీ అభ్యంతరం తెలిపింది. వాస్తవానికి, పైక్రాఫ్ట్ ఒక కమ్యూనికేషన్ లోపంపై మాత్రమే విచారం వ్యక్తం చేశారని ఐసీసీ వెల్లడించింది. ఐసీసీ ఈ అంశంపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఎలా స్పందిస్తుందోనని వేచి చూస్తోంది. పాకిస్తాన్ క్రికెట్ బోర్డు స్పందించకపోతే.. తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంది. పీసీబీ ప్రవర్తన ఆట నియమాలకు, స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని ఐసీసీ భావిస్తోంది.



PCB

## ఈ వాకింగ్ రూల్? తెలుసా..? ఇలా చేస్తే గుండె జబ్బులు అస్సలు రావు..!



ప్రస్తుతం చిన్నా పెద్దా అని తేడా లేకుండా అందరూ గుండెపోటు బారిన పడుతున్నారు. మారుతున్న జీవనశైలి, ఆహార అలవాట్ల కారణంగా గుండెపోటు బారిన పడుతున్న యువత సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. దాంతోపాటు ఊబకాయం, మధుమేహం, అధిక రక్తపోటు బాధితుల సంఖ్య కూడా పెరుగుతోంది. ఈ క్రమంలో గుండె జబ్బులను తగ్గించుకునేందుకు నడక మంచిదని వైద్యులు చెబుతున్నారు. జిమ్ ల కన్నా నడక అత్యంత విలువైన సాధనం అని వివరిస్తున్నారు. నడకతో పాటు చిన్నపాటి వ్యాయామాలు శరీరంలో భారీ మార్పులు తీసుకొస్తాయని చెబుతున్నారు. ప్రస్తుతం వరల్డ్ వైడ్ గా ట్రెండింగ్ లో ఉన్న నడక పద్ధతి చాలా ఉపయోగకరమైనదని వైద్యులు వివరిస్తున్నారు. ఈ వ్యాయామం సులభమైనదని.. అలాగే సమర్థవంతమైన ఫిట్ నెస్ సీక్రెట్ అని చెబుతున్నారు. ఈ వ్యాయామం కారణంగా బరువు తగ్గడంతోపాటు గుండె ఆరోగ్యం కూడా మెరుగవుతుందని వివరిస్తున్నారు. " ఎందుకు వస్తుందో తెలుసా..?" ఇక 6-6-6 నడక పద్ధతి అంటే.. 60 నిమిషాల నడక అనగా.. రోజులో ఉదయం 6 గంటలకు లేదా సాయంత్రం 6 గంటలకు 60 నిమిషాలు చురుకుగా నడవాలి. అలాగే 6 నిమిషాల వార్మ్-అప్ అంటే నడక ప్రారంభించే ముందు 6 నిమిషాల పాటు నెమ్మదిగా వార్మ్-అప్ చేయాలి. ఇది శరీరాన్ని వ్యాయామానికి సిద్ధం చేస్తుంది. ఆ తర్వాత 6 నిమిషాల కూల్-డౌన్ అనగా నడక ముగిసిన తర్వాత 6 నిమిషాలు నెమ్మదిగా నడవాలి. ఇది గుండె వేగాన్ని సాధారణ స్థితికి తీసుకురావడానికి సహాయపడుతుంది. ఈ విధానాన్ని డెయిలీ పాటిస్తే గుండెజబ్బులు దరిచేరవని వైద్యులు చెబుతున్నారు.

## దాల్చిన చెక్క పాలతో ఇన్ని లాభాలా – దెబ్బకు షుగర్ లెవల్స్ నియంత్రణలో..!!

దాల్చిన చెక్క. దీంతో వంటలకు చక్కని రుచి, వాసన వస్తాయి. దాల్చిన చెక్క ఘాటుగా ఉంటుంది. ఇందులో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. దాల్చిన చెక్కను తీసుకుంటే పలు వ్యాధులను నయం చేసుకోవచ్చని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. కానీ ఘాటుగా ఉంటుంది కాబట్టి దీన్ని నేరుగా తినలేరు. అయితే రాత్రి పూట ఒక గ్లాస్ గోరు వెచ్చని పాలలో కాస్త దాల్చిన చెక్క పొడిని కలిపి తాగవచ్చు. దీంతో అనేక ప్రయోజనాలు కలుగుతాయి. షుగరు లెవల్స్ ను నియంత్రణలో ఉంచుతాయి. దాల్చిన చెక్క పాలను తీసుకోవటం వలన ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. దాల్చిన చెక్క పాలను తాగుతుంటే షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. దాల్చిన చెక్క వల్ల శరీరం ఇన్సులిన్‌ను మరింత మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. టైప్ 2 డయాబెటిన్ లేదా ప్రీ డయాబెటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. డయాబెటిస్ ను అదుపులో ఉంచుకోవచ్చు. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణక్రియ మెరుగు పడుతుంది.



ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్తి వంటి సమస్యలు తగ్గుతాయి. అలాగే ఇరిటబుల్ బౌల్ సింద్రోమ్ అనే సమస్య ఉన్నవారికి ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. దాల్చిన చెక్క పాలను సేవిస్తే రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. పాలలో, దాల్చిన చెక్కలో ఉండే అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తాయి. దీంతో సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యలకు చెక్ పెట్టవచ్చు. అలాగే ఇన్‌ఫెక్షన్లు సైతం తగ్గుతాయి. దాల్చిన చెక్క పొడి కలిపిన పాలను తాగుతుంటే శరీరానికి క్యాల్షియం సమృద్ధిగా లభిస్తుంది. రాత్రి పూట దాల్చిన చెక్క పాలను సేవిస్తుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మనస్సు ప్రశాంతంగా మారుతుంది. నిద్ర చక్కగా పడుతుంది. అలాగే దాల్చిన చెక్కలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని కొలెస్ట్రాల్ లెవల్స్‌ను నియంత్రణలో ఉంచుతాయి. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. బరువు తగ్గాలనే ప్రణాళికలో ఉన్నవారు ఈ పాలను రోజూ సేవిస్తుంటే ఫలితం ఉంటుంది. దాల్చిన చెక్క పాలలో సినమాల్డిహైడ్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటుంది. కనుక శరీరం లోపల, బయట ఉండే వాపులు తగ్గిపోతాయి. అయితే గర్భిణీలు, అలర్జీలు ఉన్నవారు, రక్తాన్ని పలుచగా చేసే మందులను వాడేవారు, లివర్ సమస్యలు ఉన్నవారు మాత్రం ఈ పాలను తాగకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## బెస్ట్ ఆప్షన్ ఏది అనేది ఇప్పుడే తేల్చుకోండి

మధుమేహం, ఊబకాయం వంటి జీవనశైలి వ్యాధులు పెరుగుతున్న నేటి కాలంలో, ప్రజలు తమ ఆహారపు అలవాట్ల పట్ల మరింత శ్రద్ధ చూపుతున్నారు. శుద్ధి చేసిన తెల్ల చక్కెరను తగ్గించి, ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలను ఎంచుకోవాలనే ధోరణి పెరుగుతోంది. ఈ ప్రత్యామ్నాయాలలో బెల్లం పొడి, బ్రౌన్ షుగర్ ప్రముఖమైనవి. రెండూ ఒకే విధంగా కనిపించినా, తీపిని అందించినా, వాటి తయారీ విధానం, పోషక విలువలు, ఆరోగ్యంపై వాటి ప్రభావం వేర్వేరుగా ఉంటాయి. ఈ తేడాలను అర్థం చేసుకోవడం ద్వారా సరైన ఎంపిక చేసుకోవచ్చు. బెల్లం పొడి.. చెరకు రసం లేదా తాటి రసం నుండి తయారుచేసిన సహజ స్వీటెనర్. దీనిని రసాయనికంగా శుద్ధి చేయరు. కాబట్టి ఐరన్, మెగ్నీషియం, పొటాషియం వంటి అనేక పోషకాలు అలాగే ఉంటాయి. దీనికి కొద్దిగా మట్టి రుచి ఉంటుంది. ఇది సాధారణంగా మన వంటకాలు, స్వీట్లు, టీలలో ఉపయోగిస్తారు.' బ్రౌన్ షుగర్ అనేది తెల్ల చక్కెర, బెల్లం పాకంతో (మొలాసిస్) కలిపిన మిశ్రమం. మొలాసిస్ వల్ల దీనికి తేలికపాటి క్యారమెల్ రుచి వస్తుంది. ఇది తెల్ల చక్కెర కంటే తక్కువ శుద్ధి చేసినప్పటికీ.. బెల్లం పొడిలా ఎక్కువ పోషకాలు ఇందులో ఉండవు. పోషక విలువలు పోల్చి చూస్తే.. బెల్లం పొడిలో తక్కువ మొత్తంలో ఐరన్, కాల్షియం, ఫాస్ఫరస్, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. బ్రౌన్ షుగర్ ఎక్కువగా ఖాళీ కేలరీలను అందిస్తుంది. మొలాసిస్ నుండి చాలా తక్కువ ఖనిజాలు మాత్రమే లభిస్తాయి. తీపితో పాటు అదనపు పోషణ కావాలంటే బెల్లం పొడి మంచి ఎంపిక. బరువు తగ్గడానికి ఏది మంచిది? బెల్లం పొడి గానీ, బ్రౌన్ షుగర్ గానీ బరువు తగ్గడానికి మ్యాజిక్ సొల్యూషన్ కాదు. రెండింటిలోనూ కేలరీలు అధికంగా ఉంటాయి. కాబట్టి మితంగా తీసుకోవాలి. బ్రౌన్ షుగర్ తో పోల్చితే- బరువు తగ్గాలనుకునే వారికి ఇది కొద్దిగా బెటర్ ఆప్షన్ అన్నమాట్ కావాలంటే బెల్లం పొడిని ఎంచుకోండి. బేకింగ్ లేదా డెజర్ట్‌ల కోసం రుచిని ఇష్టపడితే బ్రౌన్ షుగర్‌ను ఎంచుకోవచ్చు. శుద్ధి చేసిన తెల్ల చక్కెర కంటే బెల్లం పొడి, బ్రౌన్ షుగర్ రెండూ మెరుగైనవే. బెల్లం పొడిలో ఎక్కువ పోషకాలు ఉంటాయి. ఆరోగ్యకరమైన జీవనశైలిని కోరుకునే వారు జగ్గేరి పౌడర్ ను ఎంచుకోవడం ఉత్తమం.



## విటమిన్? బి12 లోపం లక్షణాలు- జాగ్రత్తలు, నిర్లక్ష్యం చేస్తే డేంజర్..!!




మన శరీరంలో అనేక జీవక్రియలను సరిగ్గా నిర్వహించడంలో విటమిన్ బి12 ముఖ్య పాత్ర పోషిస్తుంది. నాడీ మండల వ్యవస్థ పనితీరును మెరుగు పర్చటంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఎర్ర రక్త కణాలు ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. డీఎన్ఏ సంశ్లేషణకు సహాయం చేస్తుంది. విటమిన్ బి12 లోపం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి. కొందరిలో ఎలాంటి లక్షణాలు కనిపించవు. కానీ కొందరిలో స్వల్ప లేదా తీవ్రమైన లక్షణాలు కనిపిస్తాయి. బీ12 లోపం సరి చేసుకొనే విషయం లో నిర్లక్ష్యం చేస్తే ప్రాణం మీదకు తెచ్చుకోవటమేనని నిపుణులు హెచ్చరిస్తున్నారు. విటమిన్ బీ12 శరీరంలో జీవక్రియల నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తుంది. మాంసాహారాల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపించదు. శాకాహారుల్లో, కనీసం కోడిగుడ్లు తినని వారు లేదా పాలు తాగని వారు, పెరుగు, నెయ్యి వంటివి కూడా తినని వారిలో ఈ విటమిన్ లోపం ఏర్పడుతుంది. కొందరు మాంసాహారం తింటున్నా ఇతర పోషకాహారాలను తినకపోవడం వల్ల కూడా విటమిన్ బి12 లోపం ఏర్పడే అవకాశాలు ఉంటాయి. జీర్ణాశయ, పేగుల సమస్యలు ఉన్నా, శస్త్ర చికిత్సలు జరిగిన వారిలో, డయాబెటిస్ లేదా గ్యాస్ ట్రబుల్ మందులను వాడేవారిలో విటమిన్ బి12 లోపం వస్తుంది. బీ12 లోపం ఉంటే జ్ఞాపకశక్తి, ఏకాగ్రత లోపిస్తాయి. కొందరు డిప్రెషన్ బారిన పడతారు. చిరాగ్గా అనిపిస్తుంది. ఇక రోజుకు ఎవరికి ఎంత మోతాదులో విటమిన్ బి12 అవసరం అవుతుందనే విషయానికి వస్తే 19 ఏళ్లకు పైబడిన వారికి రోజుకు 2.4 మైక్రోగ్రాముల మేర విటమిన్ బి12 అవసరం. విటమిన్ బి12 మనకు ఎక్కువగా జంతు సంబంధ ఉత్పత్తుల్లో లభిస్తుంది. మటన్ లివర్, కిడ్నీలు, చేపలు, రొయ్యలు, పాలు, చీజ్, పెరుగు, కోడిగుడ్లు, చికెన్ వంటి ఆహారాలను తరచూ తింటుంటే విటమిన్ బి12ను పొందవచ్చు. పలు శాకాహారాల్లోనూ మనకు విటమిన్ బి12 స్వల్ప మోతాదులో లభిస్తుంది. ఫోర్టిఫైడ్ సిరియల్స్, సోయా పాలు, బాదం పాలు, న్యూట్రిషనల్ ఈస్ట్, పుట్టగొడుగులు వంటి శాకాహారాలను తినడం వల్ల కూడా విటమిన్ బి12 లభిస్తుంది. కానీ వీటిల్లో స్వల్ప మోతాదులో మాత్రమే ఈ విటమిన్ ఉంటుంది. ఇలా విటమిన్ బి12 ఉన్న ఆహారాలను రోజూ తింటే ఆరోగ్యంగా ఉండవచ్చు.


## కోడి గుడ్లను ఎంతసేపు ఉడికించాలి..?



గుడ్డు సంపూర్ణ పోషకాహారంగా వైద్యులు చెబుతారు. గుడ్డులో ప్రొటీన్, అత్యవసరమైన 9 అమైనో ఆమ్లాలు, బి కాంప్లెక్స్ విటమిన్లు, డి విటమిన్ తో పాటుగా ఇతర పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అందువల్లనే వైద్యులు కూడా రోజుకో గుడ్డు తినడం ఆరోగ్యానికి మంచిదని చెబుతుంటారు. ఈ కారణంతోనే చాలా మంది బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్ లో ఉడికించిన గుడ్డును మరికొందరు ఆమ్లెట్ రూపంలో తీసుకోవడానికి ఇష్టపడుతుంటారు. మరి గుడ్లను ఎంతసేపు ఉడికించాలి..? మీకు తెలుసా..? శరీరానికి అవసరమయ్యే ప్రొటీన్లు గుడ్డులో చాలా ఎక్కువగా ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. అందుకే గుడ్డును సంపూర్ణ పోషకాహారమని నిపుణులు అంటారు. కనీసం రోజుకు ఒక్క కోడి గుడ్డు అయినా తినాలని సూచిస్తుంటారు. డైలీ ఉడకబెట్టిన గుడ్డును తినడం వల్ల ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని వైద్యులు చెబుతున్నారు. అయితే గుడ్లను ఎంతసేపు ఉడికించాలని చాలామందికి సందేహం ఉంటుంది. అయితే గుడ్డును 4 నుంచి 6 నిమిషాలు ఉడికిస్తే పై పొర లైట్ గా గట్టిపడుతుంది. లోపలి పచ్చసొన మాత్రం జిగురులా ఉంటుంది. జపాన్ లో ఇలా తింటారు." ఇక గుడ్డును 7 నుంచి 9 నిమిషాల పాటు ఉడికిస్తే మీడియమ్ బాయిలింగ్ అంటారు. తెల్లసొన ఉడుకుతుంది. పచ్చసొన కొద్దిగా ఉడికి క్రీమీగా మారుతుంది. దీంట్లో ప్రొటీన్ అధికంగా ఉంటుంది. సలాడ్స్ లో అధికంగా వాడతారు. ఇక గుడ్డును 10-12 నిమిషాలు ఉడికిస్తే దాన్ని హార్డ్ బాయిలింగ్ అంటారు.

## పచ్చళ్ళు తెగ తింటున్నారా? అయితే ఈ రోగాలు పక్కా.. రాసుకోండి!

చాలామంది నిలువ పచ్చళ్లను ఇష్టంగా తింటూ ఉంటారు. అయితే విపరీతంగా పచ్చళ్ళను తినడం మంచిది కాదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. పచ్చళ్ళు అధిక వినియోగం వల్ల ఆరోగ్య ప్రమాదాలు పెరుగుతాయని పోషకాహార నిపుణులు సైతం చెబుతున్నారు. రుచికరంగా ఉన్నాయని పచ్చళ్ళు పదేపదే తినేవారు ఆరోగ్యం విషయంలో అలర్ట్ అవ్వాల్సిందేనని, తమ అలవాట్లు మార్చుకోవలసినదేనిని హెచ్చరిస్తున్నారు. పచ్చళ్ళు ఎక్కువ తింటే అనారోగ్యాలు పచ్చళ్ళు వినియోగం కారణంగా మన శరీరంలో అధికస్థాయిలో సోడియం చేరుతుంది. ఇది మన శరీర ఆరోగ్యాన్ని పాడుచేస్తుంది. నిలువ పచ్చడిలో ఉండే అధిక సోడియం కారణంగా హైపర్ టెన్షన్ తో పాటు, గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. ఇక పచ్చళ్లలో కాస్త నూనెను కూడా ఎక్కువగా ఉపయోగించడం వల్ల ఇది మన ఆరోగ్యాన్ని పాడు చేస్తుంది. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరగడానికి, బరువు పెరగడానికి దోహదం చేస్తుంది. మరిన్ని కనుగొనండి ఆరోగ్యం ఆరోగ్యంగా ఆరోగ్యాన్ని ఆరోగ్య ఆరోగ్యానికి రాజకీయ పుస్తకాలు భారతీయ సంగీత సాధనాలు పచ్చళ్లలో ఉప్పు, కారం, మసాలాలతో సమస్యలు పచ్చళ్ళు ఎక్కువగా తినేవారిలో అందులో ఉప్పు ఎక్కువగా ఉండటం వలన కిడ్నీల పనితీరుపైన భారం పడుతుంది. పచ్చళ్లలో ఉప్పు, కారం, మసాలాలు ఎక్కువగా ఉండటం వల్ల జీర్ణ సంబంధిత మైన సమస్యలు వస్తాయి. కడుపు, పేగుపూతలు వంటి సమస్యలు ఏర్పడే అవకాశం ఉంది.



అంతేకాదు పచ్చళ్ళు ఎక్కువ తినేవారిలో పోషకాహార లోపం ఏర్పడుతుంది. పచ్చళ్లలో వేసే పదార్థాలు శరీరానికి ఏమాత్రం పోషకాలను ఇవ్వవు. పైపెచ్చు ఇవి ఆరోగ్యాన్ని పాడు చేస్తాయి. నిల్వ పచ్చడికి ప్రత్యామ్నాయం ఇదే నిలవ పచ్చడిని తినడం బదులు అప్పటికప్పుడు నూరుకునే పచ్చళ్లను చేసుకుని తింటే మంచిది. వీటిలో సోడియం తక్కువ ఉంటుంది. ఇంట్లో మనం ఎప్పటికప్పుడు పచ్చడి తయారు చేసుకుని తినడం ఇష్టంగా తినే వారికి ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయంగా చెప్పవచ్చు.




# సినిమా



# నీ సొగసు చూడతరమా..!



'ఎమ్ పిల్లో ఎమ్ పిల్లాడో' సినిమాతో టాలీవుడ్‌లో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ ప్రణిత సుభాష్. ఈ కన్నడ ముద్దుగుమ్మ తెలుగులో చాలా సినిమాలు చేసింది. పలువురు స్టార్ హీరోలతో కలిసి సినిమాలు చేసింది. కానీ లక్ కలిసి రాకపోవడంతో ఈ అమ్మడికి స్టార్‌డం దక్కలేదు. పవన్ కళ్యాణ్‌తో అత్తారింటికి దారేది చిత్రంలో నటించిన ప్రణీత, ఎన్టీఆర్ సినిమా రభసలోనూ నటించిన విషయం తెల్సిందే. కానీ లక్ కలిసి రాకపోవడంతో ముద్దుగుమ్మకు లక్ కలిసి రాలేదు. హీరోయిన్‌గా పెద్ద సినిమాల్లో నటించలేదు. కానీ వరుస సినిమాల్లో నటించింది. ఆకట్టుకునే అందంతో పాటు నటన ప్రతిభ ఉన్న ఈ అమ్మడు తెలుగులోనే కాకుండా కన్నడం, తమిళ చిత్రాల్లోనూ నటించిన విషయం తెల్సిందే. హీరోయిన్‌గా ప్రణిత మళ్లీ బిజీ కావడం కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తోంది. అందుకోసం సోషల్ మీడియాలో అందాల ఆరబోత చేస్తోందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి.ప్రణిత ఇండస్ట్రీలో అడుగు పెట్టి 15 ఏళ్లు ఇద్దరు పిల్లలకు తల్లి అయినప్పటికీ ఇప్పటికీ ప్రణిత ఇండస్ట్రీలో అడుగు పెట్టిన కొత్తలో ఎలా ఉందో అలాగే ఉంది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్‌తో ఇప్పటికీ వరుస సినిమాలు చేస్తున్న హీరోయిన్‌గానూ గుర్తింపు దక్కించుకుంది. ప్రణిత యొక్క రూపం ఇప్పటికీ యంగ్ హీరోయిన్స్‌కి పోటీ అన్నట్లుగా ఉంది. ఇండస్ట్రీలో అడుగు పెట్టి 15 ఏళ్లు అవుతున్నప్పటికీ ఈమెకు ఇప్పటికి మంచి గుర్తింపు ఉంది అనడంలో సందేహం లేదు. ఇప్పుడు ఈమె ఓకే చెప్పాలే కానీ వరుసగా ఆఫర్లు వచ్చి పడుతాయి. కానీ ఈమె మాత్రం ఆచితూచి సినిమాలను ఎంపిక చేసుకుంటుంది. తల్లిగా బాధ్యతలు నిర్వహిస్తూనే నటిగానూ సినిమాలు చేసేందుకు ఆసక్తిగా ఉంది. ప్రణిత యొక్క అందమైన రూపం కారణంగా ముందు ముందు మళ్లీ ఈమె బిజీ కావడం ఖాయం అనే అభిప్రాయం ను చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఈమె ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేసిన ఈ ఫోటోలు ఆమె గురించి మళ్లీ చర్చించుకునేలా చేసింది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఔట్ ఫిట్ కారణంగా ప్రణిత ఎప్పుడూ వైరల్ అవుతూ ఉంటుంది. ప్రస్తుతం ఈ అమ్మడు సినిమాలు ఏమీ చేయడం లేదు. అయినా కూడా ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసే ఫోటోలు, వీడియోల కారణంగా వైరల్ కావడంతో పాటు, వార్తల్లో ఉండటం మనం చూస్తూ ఉన్నాం. ఈ ఔట్ ఫిట్ లో ప్రణిత సొగసు చూడతరమా అన్నట్లుగా ఉందంటూ కామెంట్స్ వినిపిస్తున్నాయి. లైట్ కలర్ ఔట్ ఫిట్ లో డీసెంట్ హెయిర్ స్టైల్ తో చూపు తిప్పనివ్వని ప్రణిత అందంను చూసి ఇప్పటికీ చాలా మంది ప్రేక్షకులు వావ్ నిజంగా బాపు బొమ్మ అన్నట్లుగా ఉంది అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఇలాంటి ఫోటోల కారణంగా ప్రణిత ఇండస్ట్రీలో మళ్లీ బిజీ కావాలని అభిమానులు కోరుకుంటున్నారు. 2010లో దర్శన్‌కి జోడీగా పోర్కి సినిమాలో నటించడం ద్వారా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ప్రణిత అసలు పేరు ప్రణిత సుభాష్. కర్ణాటకలో జన్మించిన ఈమె మొదటి సినిమా కన్నడంలో చేసి ఆ తర్వాత టాలీవుడ్, కోలీవుడ్‌లో చేసిన విషయం తెల్సిందే. తెలుగులో ఈమె చేసిన బావ సినిమాపై చాలా ఆశలు పెట్టుకుంది. కానీ ఆ సినిమా నిరాశ పరిచింది. తమిళ్‌లో ఈమె కార్తీతో చేసిన సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. గత ఏడాది సైతం ఈమె నటించిన రెండు సినిమాలు వచ్చాయి. ప్రస్తుతం సినిమాలు చర్చల దశలో ఉన్నాయి అని, త్వరలోనే సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు ఓకే చెప్పబోతున్నట్లు సమాచారం అందుతోంది. ప్రణిత మరో పదేళ్ల పాటు ఇండస్ట్రీలో కొనసాగాల్సిన అందాల మెటీరియల్ అంటూ ఆమె అభిమానులు సోషల్ మీడియాలో ప్రముఖంగా మాట్లాడుకుంటూ ఉంటారు.



# ఇందుకే కదా పవన్ ను నిజమైన ఓజీ అనేది




టాలీవుడ్ లో ప్రేక్షకులు ప్రస్తుతం అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో దే కాల్ హిమ్ ఓజీ ఒకటి. ఈ సినిమా సెప్టెంబర్ 25, 2025న థియేటర్లలో విడుదల కానుంది. ఈ క్రమంలో ప్రస్తుతం సోషల్ మీడియాలో ఎక్కడా చూసినా ఓజీ మేనియా కొనసాగుతోంది. ఓవర్సీస్ బుకింగ్స్ లో దూసుకుపోతున్న ఈ సినిమా తాజాగా అరుదైన ఘనత సాధించింది. ఉత్తర అమెరికాలో ఓజీ ఇప్పటికే ప్రీ సేల్స్ 1.75 డాలర్ల మిలియన్ల మార్క్ దాటింది. ఇందులో ఆశ్చర్యకం అటంటే ఈ 1.75 డాలర్ల మిలియన్ లో 1 మిలియన్ డాలర్లు కేవలం అమెరికాలోని అతిపెద్ద థియేటర్ చైన్ లలో ఒకటైన సినిమార్క్ నుంచే వచ్చింది. అయితే ట్రైలర్ విడుదల కాకముందే ఈ ఘనత సాధించడం పవన్ కళ్యాణ్ నిజమైన ఓజీ అనే విషయాన్ని మరోసారి నిరూపించింది. ఇక ఈ చిత్రం అధికారిక ట్రైలర్ ఆదివారం (సెప్టెంబర్ 21)న ఉదయం 10:08 గంటలకు విడుదల కానుంది. ఈ మేరకు ప్రొడక్షన్ సంస్థ డీవీవీ ఇప్పటికే అధికారిక ప్రకటన ఇచ్చింది. సినిమా విడుదలకు ముందు ట్రైలర్ మంచి ఇంపాక్ట్ క్రియేట్ చేస్తుందని మువీటీమ్ బలంగా నమ్ముతుంది. అయితే సినిమాపై ఉన్న హైప్ కు ప్రీమియర్స్ లో మంచి టాక్ బయటకు వస్తే, ఓజీ రికార్డులను ఆపడం ఎవరి వల్లా అవ్వదు. ఇప్పటికే రిలీజైన పాటలు, వీడియో గ్లింప్స్ కూడా భారీ రెస్పాన్స్ దక్కించుకుంటున్నాయి. దీనికి తోడు ఓవర్సీస్ బుకింగ్స్ మరింత హైప్ క్రియేట్ చేస్తున్నాయి. అయితే తెలుగు రాష్ట్రాల్లో ధరల నిర్ణయం ఇంకా ఫైనలైజ్ కాలేదు. ఒకట్రెండు రోజుల్లో దీనిపై క్లారిటీ వచ్చే ఛాన్స్ ఉంది. టికెట్ ధరలపై స్పష్టత వచ్చిన తర్వాత ఇక్కడ కూడా బుకింగ్స్ ఓపెన్ అవుతాయి. ఈ సినిమాపై మెగా అభిమానులు ఇప్పటికే ఉత్సాహంతో ఉన్నారు. ఈ సినిమాలో ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్ గా నటించగా.. ఇమ్రన్ హష్మి విలన్ పాత్ర పోషించారు. ప్రకాశ్ రాజ్, అర్జున్ దాస్, షామ్, శ్రీయా రెడ్డి తదితరులు ఆయా పాత్రల్లో నటించారు. డివివి ఎంటర్టైన్మెంట్ నిర్మించిన ఈ చిత్రానికి తమన్ సంగీతం అందించారు.

# దేవరకొండ.. మరోసారి హిట్ కాంబో




టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ.. గీతా ఆర్ట్స్ బ్యానర్ లో ఇప్పటికే గీత గోవిందం సినిమా చేసిన విషయం తెలిసిందే. 2018లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఆ మూవీ.. భారీ విజయం సాధించింది. విజయ్ కెరీర్ లోనే ల్యాండ్ మార్క్ మూవీగా నిలిచింది. రష్మిక- విజయ్ కెమిస్ట్రీ, పరశురామ్ డైరెక్షన్, గీతా ఆర్ట్స్ రిచ్ ప్రొడక్షన్ వాల్యూస్.. సినిమాను హిట్ గా మార్చాయని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు. అయితే గీత గోవిందం తర్వాత విజయ్.. గీతా ఆర్ట్స్ బ్యానర్ కాంబినేషన్ లో మరో మూవీ రాలేదు. కానీ అది జరగాలని అటు విజయ్ అభిమానులు.. ఇటు సినీ ప్రియులు ఎప్పటి నుంచో కోరుకుంటున్నారు. అయితే వారి కోరిక ఇప్పుడు తీరేలా కనిపిస్తోంది. విజయ్ దేవరకొండ హీరోగా గీతా ఆర్ట్స్ కొత్త మూవీ తెరకెక్కించేందుకు సిద్ధమవుతోంది. ఆ విషయాన్ని నిర్మాత బన్నీ వాసు తెలిపారు.  తెలుగు రాష్ట్రాల్లో ఆయన రీసెంట్ గా రిలీజ్ చేసిన లిటిల్ హార్ట్స్ మూవీ బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. భారీ వసూళ్లు సాధిస్తోంది. బడ్జెట్ కు అనేక రెట్ల లాభాలు సంపాదిస్తోంది. దీంతో మేకర్స్ తాజాగా సక్సెస్ సెలబ్రేషన్స్ ను నిర్వహించారు. ఆ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్ గా ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్, విజయ్ దేవరకొండ సహా పలువురు అటెండ్ అయ్యారు. అయితే ఆ వేడుకలో అల్లు అరవింద్ సమక్షంలోనే నిర్మాత బన్నీ వాస్, విజయ్‌తో మరోసారి సినిమా చేయబోతున్నట్లు అనౌన్స్ చేశారు. "విజయ్ భాయ్.. తొందరలో గీత గోవిందం సినిమాకు మించి మూవీ తీద్దాం. అది ఎలాంటి హిట్ కొట్టాలి అంటే.. దాన్ని ముట్టుకోవాలంటే కెరీర్ లో చాలా టైమ్ పట్టాలి. అలాంటి హిట్ కొడదాం. అల్లు అరవింద్ గారికి, నాకు చాలా ఇష్టమైన హీరో విజయ్" అని బన్నీ వాసు తెలిపారు."అల్లు అరవింద్ గారు.. రోజూ నన్ను అడుగుత ున్నారు.. ఏం ఆలోచిస్తున్నావని.. విజయ్ మూవీ గురించి అని.. ఎలా చేద్దాం ఏం డిస్కస్ చేస్తున్నారు. కొట్టేది మాత్రం చాలా గట్టిగా కొడదాం.. నేను, అరవింద్ గారు నీ విషయంలో చాలా కసిగా  నుంచి మరో హిట్ ఇస్తాం" అని హామీ ఇచ్చారు. అయితే బన్నీ వాసు కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. దీంతో నెటిజన్లు తెగ రెస్పాండ్ అవుత ున్నారు. ఈసారి విజయ్ ఇమేజ్ ను మరోస్థాయికి తీసుకెళ్లేలా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోందని అంటున్నారు. మాస్ ?ఫ్యామిలీ టచ్ ఉన్న కథతో మూవీ తీస్తారేమోనని గెస్ చేస్తున్నారు. మరో బ్లాక్ బస్టర్ హిట్ పక్కా అని బన్నీ వాసు కామెంట్స్ ప్రకారం చెప్పొచ్చని అంటున్నారు.

# రావిపూడి స్పీడును తట్టుకోవడం కష్టమే!

తెలుగు సినిమా సత్తా ప్రపంచ స్థాయికి ఎదిగిన నేపథ్యంలో ప్రతీ సినిమానీ మేకర్స్ ఎంతో జాగ్రత్తగా ప్లాన్ చేస్తూ, మేకింగ్ విషయంలో చాలా కేర్ తీసుకుంటున్నారు. అందులో భాగంగానే నిర్మాతలు భారీ బడ్జెట్ తో సినిమాలను నిర్మిస్తుంటే, డైరెక్టర్లు ప్రతీ ఫ్రేమ్ విషయంలో పర్ఫెక్షన్ కోసం పాకులాడుతున్నారు. అందుకే ప్రతీ సినిమా అనుకున్న దానికంటే లేటవుతుంది. పర్ఫెక్షన్ ను దృష్టిలో పెట్టుకుని దర్శకనిర్మాతలు, హీరోలు కూడా తమ సినిమా రావడం కాస్త లేటైనా పర్లేదు అనుకుంటున్నారు. కానీ లేట్ అనే పదానికి అనిల్ రావిపూడి మాత్రం మినహాయింపు. ఈ మధ్య ఏ డైరెక్టర్ అయినా చెప్పిన డేట్ కు సినిమాను రిలీజ్ చేయడానికే నానా తిప్పలు పడుతుంటే అనిల్ రావిపూడి మాత్రం తన సినిమా షెడ్యూల్స్ అన్నింటినీ అనుకున్న దాని కంటే ముందే పూర్తి చేస్తూ అందరినీ ఆశ్చర్యపరు స్తున్నారు .మెగాస్టార్‌తో మన శంకరవరప్రసాద్ గారు.. సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో బ్లాక్‌బస్టర్ ను అందుకున్న అనిల్ రావిపూడి ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవితో మన శంకరవరప్రసాద్ గారు సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. నయనతార హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాలో వెంకటేష్ ఓ గెస్ట్ రోల్ చేయనున్నారనే



విషయాన్ని ఇప్పటికే మేకర్స్ అనౌన్స్ కూడా చేశారు. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. అక్టోబర్ లో భారీ షెడ్యూల్ తాజా సమాచారం ప్రకారం మన శంకరవరప్రసాద్ గారు సినిమాకు సంబంధించి అక్టోబర్ లో ఓ భారీ షెడ్యూల్ ను ప్లాన్ చేశారట మేకర్స్. ఈ షెడ్యూల్ తో సినిమా మేజర్ షూటింగ్ ను పూర్తి చేసే ప్లానింగ్ లో అనిల్ ఉన్నారని, ఈ అక్టోబర్ షెడ్యూల్ లోనే విక్టరీ వెంకటేష్ కూడా జాయిన్ కానున్నారని తెలుస్తోంది. సంక్రాంతికి ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుండగా, వీలైనంత త్వరగా షూటింగ్ ను పూర్తి చేసి, ప్రమోషన్స్ కోసం కాస్త ఎక్కువగా టైమ్ ను కేటాయించాలని చూస్తున్నారట అనిల్. ఏదేమైనా మన శంకరవరప్రసాద్ ను అనిల్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లా నడిపిస్తున్నారు.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**